Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 216 విశాఖపట్నం, 09 జూన్ 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

## ఎట్టకేలకు రాష్ట్రంలో ఈ- ఆటోలు

### జెండా ఊపి ప్రారంభించిన సీఎం జగన్



అమరావతి: రాష్ట్రాన్ని క్లీన్ ఆంధ్రప్రదేశ్ గా మార్చాలన్నది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధృడ సంకల్పం. ఈ లక్ష్యంతో చిన్న మున్సిపాలిటీల్లోనూ చెత్త సేకరణకు పర్యావరణహితంగా ఉండే విద్యుత్తు ఆటోలను ఈ-ఆటోలను ప్రవేశపెట్టారు. తద్వారా ఆ మున్సిపాల్టి లకు నిర్వహణ భారం కూడా తగ్గుతుంది.

గురువారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జెండా ఊపి వీటిని ప్రారంభించారు. రూ.4.10 లక్షల విలువైన 516 ఈ-ఆటోలను మొత్తం రూ.21.18 కోట్ల వ్యయంతో కొనుగోలు చేశారు. వీటిని 36 మున్సిపాల్టి లకు పంపిణీ చేస్తారు. ఈ ఆటో సామర్థ్యం 500 కిలోలు. మహిళా సాధికారతకు పెద్ద పీట వేస్తూ 'ఈ- ఆటోల' డ్రైవర్లుగా మహిళలకు ప్రాధాన్యం

(మిగతా 2లో)

## అనకాపల్లి నూకాలమ్మకు నూతన ఆలయం

### స్వరూపానరేంద్ర స్వామీజీ సమక్షంలో ఘనంగా శంకుస్థాపన



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు కోరిన కోర్కెల తీర్చే కల్పవల్లి అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ పున నిర్మాణ పనులకు గురువారం ఉదయం శంకుస్థాపన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా.శారదా పీఠాధిపతులు స్వామి స్వరూపా నందేంద్ర సరస్వతీ మహాస్వామి. రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, పునః నిర్మాణ%శీ% పనులకు శంకుస్థాపన చేశారు. తొలుత ఆలయానికి వచ్చిన స్వామి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి, మంత్రి అమర్నాథ్‌లకు ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ ఈవో బండారి ప్రసాద్ ఆలయ పర్యవేక్షకులు దాడి జయవీర్, దాడి రత్నాకర్ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో

(మిగతా 2లో)

## పలు రైళ్ల రద్దు- మరికొన్ని ప్రారంభం

విశాఖపట్నం, (రైల్వే పీఆర్ఓ): రైలు నెంబరు 22603 ఖర్గపూర్-విల్లుపురం, 18045 షాలీమార్-హైదరాబాద్ ఈస్టుకోస్టు, 22851 సంత్రాగచ్చి మంగుళూరు వివేక్ ఎక్స్‌ప్రెస్, 22874 విశాఖపట్నం-దీఘా ఎక్స్‌ప్రెస్, 22873 దీఘా-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్, 12842 కోరమాండల్ ఎక్స్‌ప్రెస్, 22888 బెంగుళూరు-హౌరా హంసఫర్ ఎక్స్‌ప్రెస్, 22817 హౌరా-మైసూర్ ఎక్స్‌ప్రెస్, 22818 మైసూర్-హౌరా ఎక్స్‌ప్రెస్, 22605 పురూళియా-విల్లుపురం ఎక్స్‌ప్రెస్‌లు రద్దయ్యాయని ఈస్టుకోస్టు రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. తొలుత ఈ రైళ్లు పునరుద్ధరించబడినట్లు ప్రకటించబడ్డాయని కానీ ట్రాక్ నిర్వహణ పనులు ఇంకా పూర్తి కాని కారణంగా వాటిని తిరిగి రద్దుచేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## గోపాలపట్నంలో అతిపెద్ద జ్యూవెలరీ షాపింగ్ మాల్ సీఎంఆర్

### ప్రారంభించిన మంత్రి అమర్నాథ్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సీఎంఆర్ జ్యూవెలరీ షోరూంను ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఫస్ట్ ఫ్లోర్ జ్యూవెలరీ షోరూంను విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు, వెండి షోరూంను పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ప్రారంభించారు. మొదటి కొనుగోలును కంకటాలు మల్లిక్ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎంఆర్‌లో అంటే ఒక బ్రాండ్ అన్నారు. ఎవరైనా ఏ వస్తువైనా ఎక్కడ కొన్నారంటే సీఎంఆర్ కొన్నామని గొప్పగా చెప్పుకుంటారన్నారు. విశాఖలో అతి పెద్ద

(మిగతా 2లో)

## ముగిసిన వేసవి శిక్షణ తరగతులు

### ముఖ్య అతిథులుగా డీసీపీ విద్యాసాగర్ నాయుడు, ఏసీపీ మూర్తి



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ పదో వార్డులో గల తోట గరువు పాఠశాల హైస్కూల్ లో సమ్మర్ కోచింగ్ ముగింపు కార్యక్రమాన్ని ఆరి లోవ పోలీస్ స్టేషన్ సీఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు చెడు వ్యసనా లకు లోనవ్వకుండా వాలీబాల్, ఫుట్ బాల్, బాక్సింగ్ తదితర శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి పిల్లలు తప్పుదోవ పడకుండా రోజు క్రమశిక్షణ పద్ధతిలో నేర్పించిన ఘనత ఆరిలోవ సీఐ సోమశేఖర్ కు దక్కింది. తోట గరువు పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శాంతి భద్రతల డీసీపీ విద్యాసాగర్ నాయుడు, ద్వారకా జోన్ ఏసిపి ఆర్ వి ఎస్ మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిపి విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ తోట గరువు హై స్కూల్ విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస అవుతున్నారని అటువంటి వారిని క్రమశిక్షణ పద్ధతి ద్వారా సమ్మర్ కోచింగ్ క్యాంపులో ఆటలను ఆడించి చెడు వ్యసనాలకు బానిసవ్వకుండా క్రీడల కు ప్రాధాన్యత ఇచ్చేలా వారిని ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ద్వారా తీర్చిదిద్ది, బహుమతులు అందుకునేలా చేసిన కోచ్ ల ను, సీఐ సోమశేఖరకు అభినందించారు. ద్వారకా జోన్ ఏసిపి మూర్తి మాట్లాడుతూ ఆరిలోవ హెల్త్ సిటీలో ఉన్న అపోలో, పినాకిల్ హాస్పిటల్ సౌజన్యంతో సమ్మర్ క్యాంపు క్రీడాకారులకు ఆహారాన్ని అందించారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీఐ సోమశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి దృష్టి తోట గురువు హైస్కూల్ విద్యార్థులు గంజాయి, మద్యం, సిగరెట్స్ వంటి తదితర వ్యసనాలకు

(మిగతా 2లో)

## 3 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు మేయర్‌చే శంకుస్థాపన



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో సంక్షేమ పథకాలే కా కుండా మౌలికవసతుల కల్పనలో విశాఖ నగరాన్ని ప్రపంచ పటంలో గుర్తింపు తెచ్చే విధంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె ఉత్తర నియోజకవర్గం 14 వ వార్డు పరిధిలో బాలయ్య శాస్త్రి లేఅవుట్ లో రూ.309.66 లక్షల వ్యయంతో బిటి రోడ్లు, ఫుట్పాత్ నిర్మా ణానికి ఉత్తర నియోజకవర్గం సమ న్వయ కర్త కేకే రాజు, కార్పొరేటర్ అనిల్ కుమార్ తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి లోనూ విశాఖ నగరానికి రాష్ట్ర ముఖ్యమంత్రి సారథ్యంలో ప్రపంచ స్థాయి గుర్తింపు రావడం జరుగుతుందని తెలిపారు. ఉత్తర నియోజకవర్గం పరిధిలో ఇప్పటికే కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, 14వ వార్డు పరిధిలో బాలయ్య శాస్త్రి లేఅవుట్ ప్రాంత అభివృద్ధికి సుమారు కోటి పది లక్షలు వెచ్చించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం క్యాబినెట్ లో తీసుకున్న నిర్ణయంతో ఎంతోమంది ఉద్యోగులకు లబ్ధి చేకూరుతుందని, దాదాపు పదివేల మంది ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయడం జరుగు తుందని, సిపిఎస్ ను రద్దుచేసి జిపిఎస్ ఏర్పాటు చేయడం వలన ఉద్యోగులు పదవిరమణ పొందిన తర్వాత వారికి ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. నూతన పిఆర్సి ఏర్పాటు, అమ్మఒడి లాంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం మరో 30 సంవత్సరాల పాటు పరిపాలిస్తుందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్యనిర్వహణ ఇంజనీర్

(మిగతా 2లో)

## 10న గీతం 14వ స్నాతకోత్సవం

### తేజ ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట్ సృష్టికర్తకు గీతం డాక్టరేట్
### ప్రముఖ సినీ నటి వాణిశ్రీ కి డిలిట్ డాక్టరేట్







విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ నెల 10వ తేదీన జరగనున్న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 14వ స్నాతకోత్సవంలో తేజ ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట్ సృష్టికర్త, పద్మశ్రీ అవార్డు గ్రహిత డాక్టర్ కోటా హరినారాయణకు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ (డాక్టర్ ఆఫ్ సైన్స్) అందజేయనున్నట్లు విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ తెలిపారు. అలాగే ప్రముఖ తెలుగు సినీనటి వాణిశ్రీ కి డిలిట్ గౌరవ డాక్టరేట్‌ను అంది స్తున్నట్లు వారు ప్రకటించారు. గీతం స్నాతకోత్స వాన్నికి భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) కార్యదర్శి డాక్టర్ ఎస్.చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై పట్టభద్రులను ఉద్దేశించి ప్రసంగిస్తారని వారు పేర్కొన్నారు. గీతం విశాఖ ప్రాంగణం నుంచి ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, లా, నర్సింగ్, మేనేజ్‌మెంట్, సైన్స్, సామాజిక శాస్త్రాలను 2023-23 విద్యా సంవత్సరంలో పూర్తి చేసిన విద్యార్థులు, పరిశోధక విద్యార్థులకు స్నాతకోత్తర పట్టాలను, ప్రతిభ గల విద్యార్థులకు బంగారు పతకాలను అందజేస్తామన్నారు.

**డాక్టర్ కోటా హరినారాయణ:** ఒడిస్సా రాష్ట్రానికి చెందిన డాక్టర్ కోటా హరినారాయణ వైమానిక రంగంలో నిపుణులుగా పేరుపొందారు. భారత రక్షణ పరిశోధన సంస్థ(డిఆర్‌డిఒ) లో వివిధ స్థాయిలలో పనిచేసిన హరినారాయణ తేజా ఎయిర్‌క్రాఫ్ట్ రూపకల్పనలో ప్రధాన పాత్ర పోషించారు. డిఆర్‌డిఓ నుంచి టెక్నాలజీ లీడర్ షిప్ అవార్డుతో పాటు నేషనల్ ఎయిరో నాటిక్స్ అవార్డు, ఆర్యభట్ట అవార్డు, డాక్టర్ వై.నాయుడమ్మ వంటి అవార్డులతో పాటు భారత ప్రభుత్వం నుంచి పద్మశ్రీ అందుకున్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా పనిచేయడంతో పాటు ఐఐటిల పాలక మండలిలో సేవలు

(మిగతా 2లో)

## వడ్డీ రేట్లలో మార్పులు లేవు- ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్





ముంబయి: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక రేట్లను యథాతథంగా కొనసాగించింది. మంగళవారం ప్రారంభమైన పరపతి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ప్రకటించారు. రెపోరేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు వెల్లడిరచారు. ఎంఎస్‌ఎఫ్, బ్యాంక్ రేట్ సైతం 6.75 శాతం వద్ద స్థిరంగా ఉన్నాయి. రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఊతమివ్వాల్సిన అవసరం ఉందనే భావనతోనే కీలక రేట్లలో ఆర్‌బీఐ మార్పులు చేయక పోవచ్చునని గతకొంత కాలంగా విశ్లేషణలు వెలువడుతున్న విషయం తెలిసిందే.

గత ఏప్రిల్ సమావేశంలో రెపో రేటును ఎలాంటి మార్పు చేయకుండా 6.5 శాతంగా కొనసాగించారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు 2022 మే నుంచి వరుసగా ఆరు దఫాల్లో రెపో రేటును 250 బేసిస్ పాయింట్ల మేర ఆర్‌బీఐ పెంచింది. కీలక రేట్లపై నిర్ణయాన్ని తీసుకునేందుకు రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలను ఆర్‌బీఐ పరిగణనలోకి తీసుకుంటుంది. ఏప్రిల్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 18 నెలల కనిష్ఠమైన 4.7 శాతానికి దిగివచ్చిన విషయం తెలిసిందే.

## 450 నియోజకవర్గాల్లో వన్ టూ వన్ ఫార్ములా ప్రతిపక్షాలకు కలసి వచ్చేనా?



వచ్చే వేసవిలో లోక్ సభకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో వరుసగా మూడోసారి విజయం సాధించడానికి అధికార బీజేపీ ఉవ్విళ్లూరుతోంది. అయితే బీజేపీ గెలుపొందడం సులువు కాదని చెబుతున్నారు. బీజేపీని ఎట్టి పరిస్థితుల్లోనూ ఓడించాలని కంకణం కట్టుకున్న ప్రతిపక్షాలు విభిన్న వ్యూహాలతో ముందుకు వెళ్తున్నాయి.

ముందుగా బీజేపీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాలన్నింటినీ ఒక గూటి కిందకు తీసుకురావడంతోపాటు ఎన్నికల్లో బీజేపీతో ప్రతిపక్షాల తరఫున ఎవరో ఒకరు మాత్రమే పోటీ పడాలనేది ముఖ్య నిర్ణయం. దీనివల్ల ప్రతిపక్షాల ఓట్లు చీలి బీజేపీ లాభపడకుండా చూడొచ్చని ప్రతిపక్షాలు భావిస్తున్నాయి.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ.. ఈ వన్ టూ వన్ ఫార్ములాను తెరమీదకు తెచ్చారు. దీని ప్రకారం మొత్తం 543 లోక్ సభ స్థానాల్లో 450 నియోజకవర్గాల్లో వన్ టూ వన్ ఫార్ములాను అమలు చేయనున్నారని సమాచారం. దీని ప్రకారం.. ప్రతిపక్ష ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న చోట ఆ పార్టీల అభ్యర్థులు బీజేపీపైన పోటీ చేస్తారు.

ఉదాహరణకు తమిళనాడులో డీఎంకే చాలా బలంగా ఉంది. ఇక్కడ బీజేపీ అభ్యర్థిపై డీఎంకే పోటీ చేస్తుంది. అలాగే బీహార్ లో జేడీయూ ఆర్జేడీ బలంగా ఉన్నాయి. ఇక్కడ బీజేపీపైన ఈ రెండు పార్టీల తరఫున ఒకరు పోటీ చేయనున్నారు. అలాగే ఉత్తరప్రదేశ్ లో అఖిలేష్ యాదవ్ కు చెందిన సమాజవాదీ పార్టీ బలంగా ఉంది. ఈ నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ లో బీజేపీ వ్యతిరేక పార్టీల తరఫున బీజేపీ అభ్యర్థిపై సమాజవాదీ పార్టీ అభ్యర్థి పోటీ చేస్తారు. ఇదే సూత్రాన్ని బీజేపీ వ్యతిరేక పార్టీలు బలంగా ఉన్న రాష్ట్రాల్లో అమలు చేస్తారు.

ఇక కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్న ఛత్తీసగఢ్ రాజస్థాన్ మధ్యప్రదేశ్ హిమాచల్ ప్రదేశ్ ఉత్తరాఖండ్ కర్ణాటక తెలంగాణ వంటి రాష్ట్రాల్లో బీజేపీ అభ్యర్థులపై అన్ని ప్రతిపక్ష పార్టీల తరఫున కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేస్తారు.

ఈ మేరకు వచ్చే ఏడాది జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఉమ్మడిగా ఎదుర్కొనే విషయంలో వ్యూహాన్ని రూపొందించడానికి ప్రతిపక్ష పార్టీలు ముహూర్తం ఖరారు చేశాయి. జూన్ 23న బిహార్లోని పాట్నా వేదికగా విపక్ష నేతలు కీలక సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు . ప్రధానంగా అత్యధిక స్థానాల్లో బీజేపీపై ద్విముఖ పోరుకు దిగాలని విపక్షాలు వ్యూహరచన చేస్తున్నట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.

మొత్తం 543 లోక్సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో కనీసం 450 స్థానాల్లో బీజేపీ అభ్యర్థిపై ప్రతిపక్షాల్లో కేవలం ఒక పార్టీ నుంచే అభ్యర్థిని నిలబెడతారని తెలుస్తోంది. బీజేపీ వ్యతిరేక ఓట్లు చీలకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. జూన్ 23న ఈ వ్యూహంపైనే ప్రధానంగా చర్చించే అవకాశాలున్నట్లు చెబుతున్నారు.

# ప్రధానమంత్రి మోడీ 9 ఏళ్ళ సుపరిపాలన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుపరిపాలన లో దేశం అభివృద్ధి పథ%శి%లో ముందుకు సాగుతుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి, తుమ్మపాల ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం 9 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తుమ్మపాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లబ్ధిదారులతో సమావేశం జరిగింది. సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెందిన గ్రామీణ ప్రాంతంలో 95 శాతం నిధులు కేటాయిస్తూ నేరుగా గ్రామపంచాయతీల అకౌంట్లోనే నేరుగా వేస్తున్నారని అన్నారు .పేద ప్రజలకు అవసరమైన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, జల జీవన మిషన్, ప్రధానమంత్రి కిసాన్ సామాన్ నిధి వంటి పేద మధ్యతరగతి ప్రజలకు అత్యవసరమైన ఎన్నో సంక్షేమ కార్యక్రమాల్ని దేశవ్యాప్తంగా అమలు చేస్తూ గ్రామీణ ప్రాంతాలైన మన ప్రాంతంలో కూడా కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ అమలు చేస్తుందని అన్నారు. రక్షణ రంగాన్ని పటిష్టపరచడమే కాకుండా, అంతర్జాతీయంగా నరేంద్ర మోదీ దేశానికి ఎనలేని కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టారని కొనియాడారు. అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లబ్ధిదారులు 300 మందికి స్వచ్ఛభారత్ లో భాగంగా డస్ట్ బిన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్టిఐ సెల్ కన్వీనర్ చదరం రామరాజు కిసాన్ మోర్చా నాయకులు చదరం నూకు నాయుడు, నియోజకవర్గ కన్వీనర్ బొడ్డేటి నాగేశ్వరరావు పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొండబాబు మాస్టారు అనకాపల్లి రూరల్ మండల అధ్యక్షులు కె తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే పనుల్లో శతశాతం లక్ష్యాలు పూర్తి



**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో జూన్ మాసాంతానికి పూర్తికావలసిన రీసర్వే పనుల్లో దాదాపు శతశాతం పూర్తయినట్లు జిల్లా ఇన్ ఛార్జ్ కలెక్టర్ మరియు సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్ భూపరిపాలన ప్రధాన కమీషనర్ జి.సాయిప్రసాద్ కు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న రీసర్వే పనుల పురోగతిపై భూ పరిపాలన ప్రధాన కమీషనర్ సంయుక్త కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో సమావేశానికి జిల్లా కేంద్రం నుండి జెసి హాజరై మాట్లాడుతూ రెండవ విడత రీసర్వే పనుల్లో జూన్ మాసానికి గాను 150 గ్రామాలు లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించడం జరిగిందని తెలిపారు. అందులో ఇప్పటివరకు 133 గ్రామాల్లో రీసర్వే పూర్తయిందని దీంతో దాదాపు శతశాతానికి అతిచేరువలో ఉన్నట్లు చెప్పారు. శ్రీకాకుళం జిల్లాలో రీసర్వే పనుల పురోగతి విషయమై ప్రధాన కమీషనర్ అభినందిస్తూ, మిగిలిన జిల్లాల్లో కూడా ఇదే మాదిరిగా నిర్దేశించిన సమయానికి ముందే పూర్తయ్యేలా చొరవ చూపాలని ఆకాంక్షించారు. జూన్ మాసంలో చేపట్టిన రీసర్వే పనుల పురోగతిపై ఆరా తీసిన సిసిఎల్ఎ ప్రతి రోజు పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ ఎప్పటికపుడు తగిన సూచనలు, సలహాలు అందించడం ద్వారా నిర్దేశించిన సమయానికి ముందే లక్ష్యాలను సాధించగలిగినట్లు జెసి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొరుప్రోలులో వీఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్



**నర్సీపట్నంరురల్, (విశాఖ సమాచారమ్):** గొలుగొండ మండలం ఏజెన్సీ లక్ష్మీపురం గ్రామం లో గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్ఓ) పనిచేసిన శ్రీధర్ బదిలీ పై ఏస్. రాయవరం మండలం కొరుప్రోలు గ్రామ వీఆర్ఓగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన పని చేసిన ప్రదేశం లో మాకవరపాలం మండలం లో పైడీ పాల వీఆర్ఓగా పనిచేసిన గోగులపటి సాంబ శివ రావు(సాంబ) నియమితులు అవుతున్నారు.

ఈ సందర్భంగా ఇక్కడ పని చేసిన శ్రీధర్ (వీఆర్ఓ) కు స్థానిక సర్పంచ్ లోచుల సుజాత , మార్కెట్ యార్డ్ ఛైర్ మాన్ భాస్కర నాయుడు, ఎంపిపి గాజ్జలపు మానికుమరి జెడ్పిటిసి ఎల్. గిరిబాబు ఎంపిటిసి సీ. ఎచ్ బుల్లి ప్రసాద్, టిడిపి నాయకురాలు కమల అనేకమంది పాల్గొని వీడ్కోలు తెలియజేశారు.

## శుక్రవారం 09-06-2023

శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం గ్రీష్మరుతువు
జ్యేష్ట మాసం

**తిథి : బ. షష్టి రా. 08.10**
**నక్షత్రం : ధనిష్ట రా. 09.15**
**వర్జ్యం : తె. 03.56 ల 05.26**

## వైఫై రూటర్ను 24 గంటలూ ఆన్ చేసి పెడుతున్నారా? ఏం జరుగుతుందో తెలుసా?

క్రమంలో చాలా మంది రాత్రిళ్ళు కూడా వైఫై ఆఫ్ చెయ్యకుండా అలాగే వుంచేస్తూ నిద్రపోతు వుంటారు.

కానీ ఇలా వైఫై రూటర్ను రాత్రి కూడా ఆన్ లో ఉంచితే చాలా దారుణమైన పరిణామాలు ఉంటాయని తాజా పరిశోధనల్లో తేలింది.అవును, ఇపుడు ఈ షాకింగ్ నిజాలు తెలిస్తే మీరెప్పుడూ వైఫై ఆఫ్ చెయ్యడం మరిచిపోరు.

రాత్రిపూట వైఫై ఆన్లోనే ఉంటే ఇల్లంతా రేడియేషన్ ప్రసారం జరుగుతుంది.ఈ రేడియేషన్ ఇంటి గోడలపైకి చొచ్చుకుపోయే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందనే విషయాన్ని మీరు వైఫై రూటర్ గార్డ్ ఉపయోగించని పక్షంలో ఈ రేడియేషన్ చాలా హాని చేస్తుందని చెబుతున్నారు.సాధారణంగా ఇపుడు సెల్ ఫోన్ పక్కన పెట్టుకుని పడుకునే వారు వందలో 90 శాతం మంది వున్నారు.

దాంతో వారికి కూడా ఈ రేడియేషన్ ప్రభావం అనేది ఎక్కువగా ఉంటుంది.వైఫై రాత్రి ఆఫ్ చేయడం వల్ల దాని ఆధారంగా పనిచేసే ప్రతి ఒక్క ఎలక్ట్రానిక్ వస్తువు విశ్రాంతిలోకి వెళతాయి మనం గుర్తించుకోవాలి.

వైఫై రూటర్ను అలా రాత్రిపూట ఆన్ చేసిపెట్టడం వలన కలిగే దుష్పరిణామాలు:

1.రేడియేషన్ కారణంగా పీనియల్ గ్రంధి పనితీరు మందగిస్తుంది.ఈ గ్రంధి శరీరంలో మెలటోనిన్ ఉత్పత్తి చేస్తుంది కదా.రాత్రిపూట వైఫై ఆన్ లోనే ఉంటే ఈ వ్యవస్థ మొత్తం దెబ్బతింటుంది.

2.దాని ఫలితంగా దీర్ఘకాలిక వ్యాధులు సంభవించడం, కండరాల పనితీరు దెబ్బతినడం, శరీరంలో టాక్సిన్లు బయటకు పంపడంలో ఆటంకం

3.మెల్లమెల్లగా మనలోని రక్షణ వ్యవస్థ (ఇమ్యూనిటీ పవర్) పనితీరు మందగిస్తుంది.దాంతో శరీర సామర్థ్యం శరీరానికి కీలకమైన పోషకాలు గ్రహించే సామర్యం తగ్గిపోతుంది.శరీరంలో టాక్సిన్లు బయటకు పంపే వ్యవస్థ రక్తం శరీరానికి సరిపడినంత ఆక్సిజన్ ను తీసుకెళ్ళలేదు.ఇది మాత్రమే కాకుండా మెదడు పనితీరుమీదా.

మెదడు కణాల మీదా ప్రభావం ఉంటుంది.శరీరంలో కణాలు తొందరగా విచ్చిన్నం కావడం వల్ల మనిషి జీవిత కాలంకూడా తొందరగా ముగుస్తుంది.

రక్తం శరీరానికి సరిపడినంత ఆక్సిజన్ ను తీసుకెళ్ళలేదు.ఇది మాత్రమే కాకుండా మెదడు పనితీరుమీదా.

మెదడు కణాల మీదా ప్రభావం ఉంటుంది.

శరీరంలో కణాలు తొందరగా విచ్చిన్నం కావడం వల్ల మనిషి జీవిత కాలంకూడా తొందరగా ముగుస్తుంది...

## జగన్ ను కలిసిన అంబటి రాయుడు...
### ట్రోఫీని చూపించాడు!



ఏపీలో రాజకీయ పరిణామాలు చకచకా మారిపోతున్నాయి. ఇందు లో భాగంగా ఎన్నికల కు ఇంకా తొమ్మిది నెలలు సమయం ఉందని ఏపీ సీఎం జగన్ ప్రకటించినా... ఏపీ లో రాజకీయ పరిణామాలు రోహి ణీ కార్తి ఎండను తలపిస్తున్నాయి. ఇందులో భాగంగా ఏపీ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. క్రికెటర్ అంబటి రాయుడు వైఎస్ జగన్ ను తాజాగా కలిశారు.

అవును... టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని తాజాగా తాడేపల్లి లోని సీఎం నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రాయుడు ఇటీవల తమ జట్టు గెలిచిన ఐపీఎల్ 2023 ట్రోఫీ ని సీఎం కు చూపించారు. సీఎం జగన్ అంబటి ని అత ను ప్రాతినిధ్యం వహించిన చెన్నై సూపర్ కింగ్స్ ను ఈ సందర్భంగా అభినందించారు.

అయితే గతకొంతకాలం గా తన సోషల్ మీడియా ఫ్లాట్ ఫాం స్ వేదికగా జగన్ సర్కార్ పై అంబటి రాయుడు ప్రశంసలు కురిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇదే సమయం లో యువత రాజకీయాల్లోకి రావాలనే మాట తనను బాగా ఆకర్షించిందని తాను కూడా రాజకీయాల్లోకి రావాలని భావిస్తున్నానని ఒకానొక సమయం లో ఓపెన్ అయిపోయారు అంబటి.

దీంతో నాటి నుంచి అంబటి ఏ పార్టీ లో చేరబోతున్నారు.. చేరిన తర్వాత ఎక్కడి నుంచి పోటీ చేయబోతున్నారు అంటూ అనేక రకాల ప్రశ్నలు ఆన్ లైన్ వేదికగా హల్ చల్ చేశాయి. అయితే ఆ ఊహాగానాల కు తెరదింపుతున్నారో ఏమో కానీ... తాజాగా మరోసారి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ను అంబటి రాయుడు కలిశారు.

కాగా గుంటూరు లోక్ సభ స్థానం నుంచి అంబటి రాయుడు ను బరి లోకి దింపే యోచన లో వైసీపీ నాయకత్వం ఉందని ఊహాగానాలు వినిపించిన సంగతి తెలిసిందే. కాపు సామాజికవర్గానికి చెందిన అంబటి రాయుడును గుంటూరు ఎంపీ గా బరిలో కి దింపడం వల్ల ప్రయోజనం ఉంటుందనే దాని పై వైసీపీ లెక్కలు వేసుకుంటోందని గతంలో చాలా కథనాలొచ్చాయి.

(మొదటి పేజీ తరువాయిలు)

## ఎట్టకేలకు రాష్ట్రంలో ఈ- ఆటోలు

ఇవ్వనున్నారు.

జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ఇప్పటికే రూ.72 కోట్లతో 123 మున్సి పాలిటీల్లోని 40 లక్షల కుటుంబాలకు తడి, పొడి, హానికర వ్యర్థాల సేకరణకు నీలం, ఆకుపచ్చ, ఎరుపు రంగుల్లోని 120 లక్షల చెత్త బుట్టలను ప్రభుత్వం పంపిణీ చేసింది. గ్రేడ్-1 ఆపై మున్సిపాలిటీల్లో చెత్త సేకరణకు 2,525 పెట్రోల్, డీజిల్, సీఎన్జీ గార్బేజ్ టిప్పర్లను వినియోగిస్తోంది. అలాగే గుంటూరు, విశాఖపట్నంలలో వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టులు ప్రారంభించింది.

త్వరలో రోజుకు 400 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో మరో ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. రూ.157 కోట్లతో 81 మున్సిపాలిటీలలో 135 గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్లు నిర్మిస్తున్నారు. 71 సమీకృత ఘన వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టులు, తడి చెత్త నిర్వహణకు 29 వేస్ట్ టు కంపోస్ట్, నాలుగు బయో మిథనేషన్ ప్రాజెక్ట్లు నడుస్తున్నాయి. లక్ష లోపు జనాభా ఉన్న 66 మున్సిపాలిటీల్లో రూ.1,445 కోట్లతో 206 టీపీఐఎస్లు, లక్ష లోపు జనాభా ఉన్న 55 మున్సిపాలిటీల్లో ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. తాజాగా చిన్న మున్సిపాలిటీల్లో ఈ-ఆటోలు ప్రవేశపెట్టారు.

### అనకాపల్లి నూకాలమ్మకు నూతన ఆలయం

నిర్మించిన యాగశాల లో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య వాస్తు హెూమం నిర్వహించారు. శంఖు శిలలుకు స్వామీజీ అభిషేకలు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ. శ్రీ నూకంబిక అమ్మవారు కరుణ కటాక్షాలతో భక్తులందరూ సుఖసంతోషాలతో, భోగభాగ్యాలతో వ్యాపార అభివృద్ధితో ఆనందంగా ఉంటారన్నారు. దేవస్థానం తరుపున స్వామి స్వరూపనందను, మంత్రి అమర్నాథ్ ను ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు.మొదటి దశగా మూడున్నర కోట్లతో ఆలయ నిర్మాణ పనులు జరుపనున్నట్టు ఆలయ పర్యవేక్షకులు దాడి జయ వీర్ తెలిపారు. పార్లమెంట్ పార్టీ ఇంచార్జ్ దాడి రత్నాకర్, కార్పొరేటర్లు కొణతాల నీలిమ భాస్కర్, పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు, డాక్టర్ రామ్మూర్తి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం 15 వేల మందికి ఆలయ ఆవరణలో భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్న సమారాధనను దేవాదాయ డిప్యూటీ కమిషనర్ ఎం సుజాత, వైసీపీ యువ నాయకులు దాడి జయవీర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ,ఉప స్థపతి శ్రీనివాసచార్యులు, జిల్లా ఏసీ ఎస్ రాజారావు, కృష్ణ, పార్టీ నాయకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### గోపాలపట్నంలో అతిపెద్ద జ్యూవెలరీ షాపింగ్ మాల్ సీఎంఆర్

జ్యూవెలర్ షోరూంను గోపాలపట్నంలో ప్రారంభిం చడంతో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. సీఎంఆర్ చైర్మన్ మావూరి వెంకటరమణ మరెన్నో షోరూంలను ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. తద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు.

విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబ మాట్లాడుతూ గోపాలపట్నంలో సీఎంఆర్ జ్యూవెలర్ ప్రారంభించడంతో ఇంకా మరెన్నో సంస్థలు ఏర్పాటు అవుతాయన్నారు. గోపాలపట్నం నుంచి ఎస్.కోట, దేవరాపల్లి, గోకవరం, అనకాపల్లి వంటి ప్రాంతాలకు చెందినవారు కొనుగోలుకు ఇక్కడకు వస్తారన్నారు. తద్వారా ఈ ప్రాంతాలు మరింతగా అభివృద్ధి చెందు యున్నారు.

పెందుర్తి ఎమ్మెల్యే. అదీప్ రాజ్ మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతున్న ఈ శివారు ప్రాంతాల్లో సీఎంఆర్ వంటి పెద్ద సంస్థలు జ్యూవెలరీ షోరూంలు రావడం ఆనందంగా ఉందన్నారు.

సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ మాట్లాడుతూ 20 వేల చదరపు గజాలలో అతి విశాల భవంతిలో అన్ని వర్గాల వారికి కావాల్సిన అన్ని రకాల బంగారు ఆభరణాలు ఈ షోరూలలో లభిస్తాయన్నారు. వివాహాది శుభకార్యాలకు అర్డర్లపై ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఆభరణాలు తయారు చేస్తామన్నారు. ఎక్కడా లేని విధంగా గ్రాముకు రెండు వందలు తగ్గించి గోపాలపట్నం షోరూంలో అందిస్తున్నట్టు చెప్పారు. విశాఖలో ఎక్కడా లేని డిజైన్లు చిన్నవారికి పెద్దవారికి. యువతకు ఇక్కడ లభిస్తాయన్నారు వెడ్డింగ్ జ్యూవెలరీ తమ ప్రత్యేకత అన్నారు. బ్యారం గోపాలపట్నంలో వస్త్రాలు, బంగారు ఆభరణాలు కలిసి సీఎంఆర్ లభ్యమయ్యేవన్నారు. అయితే జ్యూవెలరీకి ఎక్కువ డిమాండ్ ఉండడంతో ప్రత్యేకంగా ఆ పక్కనే పెద్ద బంగారం షాపును ప్రారంభించామని తెలిపారు. సీఎంఆర్ జ్యూవెలరీ పట్ల అందరూ ఆదరాభిమానాలు చూపించి ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి, మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహర్ బాలాజీ, కేంద్ర గౌరీ సేవాసంఘం అధ్యక్షుడు బుద్దా కావాజీ, గోపాలపట్నం వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### ముగిసిన వేసవి శిక్షణ తరగతులు

బానిసవుతూ తోటి విద్యార్థిలు ను ఇబ్బందులు పెడుతూ ఉపాధ్యాయుల మీద తిరగబడుతున్నారని తెలుసుకొని పై అధికారుల ఆదేశాలు మేరకు క్రీడలు ద్వారా ఈ సమస్యను పరిష్కరించవచ్చనే తలంపుతో మా తోటి సిబ్బందితో కలిసి రోజు పిల్లల నడవడికలు దృష్టి సారించేవారుమని పేర్కొన్నారు. అటువంటి విద్యార్థులు సమ్మర్ క్యాంపు ముగింపులో బహుమతులు అందుకునే స్థాయిలో తీసుకువచ్చామని గర్వంగా చెప్పారు. స్కూల్స్ మొదలైన, సాయంత్రం వేళల్లో క్యాంపును కొనసాగిస్తామని అన్నారు. హనుమంతు వాక, సంజయ్ గాంధీ కాలనీ, పెదగ ది లి , చినగదిలి తదితర కొండప్రాంతాలలో కొంతమంది చెడు వ్యసనాలకు బానిసై న వారిపై దృష్టి పెడుతున్నామని వారి ప్రాంతంలోకి వెళ్లి కౌన్సిలింగ్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భవాని, పినాకిల్ హాస్పిటల్ విభాగం ఇందిర, డా. కృష్ణ, అపోలో న్యూరో ఫిజీషియన్ రాజేష్, ఆరిలోవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ లు సూర్యనారాయణ, అనిల్ కుమార్, కానిస్టేబుల్ లు, కోచ్ లు రామారావు, ఎల్లాజీ,చైతన్య,మీన,సుమన్, జాన్ పాల్గొన్నారు.

### 3 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు మేయర్చే శంకుస్థాపన

శ్రీనివాసరావు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు లంక భాస్కరరావు, సచివాలయం సెక్రటరీలు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### 10న గీతం 14వ స్నాతకోత్సవం

అందించారు.

**సినీ నటి వాణిశ్రీ:** తెలుగు చలన చిత్ర రంగంలో నాలుగు దశాబ్దాలకు పైగా కథానాయిక పాత్రలతో పాటు తన నవరస నటనతో తెలుగు వారి అభినందనలను అందుకున్న వాణిశ్రీ తమిళ, కన్నడ చిత్రాలతో ప్రజలకు చేరువఅయ్యారు. నంది అవార్డుతో పాటు తమిళనాడు ప్రభుత్వ అవార్డులను, ఫిలింఫేర్ అవార్డులను పలు గౌరవ పురస్కారాలను స్వీకరించారు.

# ఆటోడ్రైవర్ల ఈ-చలాన్‌లను రద్దు చేయండి



**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** ఆటో డ్రైవర్లపై ఉన్న పోలీస్ ఈ చలనాలు వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గురువారం ఉదయం 10 గంటలకి జీవీఎంసీ గాంధీ బొమ్మ వద్ద ఆటో డ్రైవర్ల నిరసన ధర్నా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వామనమూర్తి మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రవాణా రంగంపై లక్షల కోట్ల రూపాయలు ఆర్థిక భారాలు వేస్తూ డీజిల్, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్, టైర్లు, వాహన విడిభాగాల ధరలు భారీగా పెంచి రవాణా రంగాన్ని కుదేలు చేసే విధంగా పాలన చేస్తోందని మండిపడ్డారు. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గుతూ ఉంటే మన దేశంలో డీజిల్, పెట్రోల్, గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలు, జిఎస్టి పన్నులు భారీగా పెంచేశారన్నారు. డీజిల్, పెట్రోల్ ధరలు ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క రేట్లు పెట్టి స్వయం ఉపాధి పథకం కింద జీవిస్తున్న వాహనదారులపై ఆర్థిక భారాలు వేస్తూ బడా కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు కల్పిస్తూ పేదవారైన మోటారు వాహన డ్రైవర్ల పై ఆర్థిక భాగాలు వేసే బిజెపి ప్రభుత్వ విధానాలను త్రిప్పి కొట్టాలని డ్రైవర్లకు పిలుపునిచ్చారు. నీకంటే తక్కువ కాదు అన్నట్టు రాష్ట్ర ప్రభుత్వం వాహన మిత్ర పేరుతో పదివేల రూపాయలు ఇచ్చి జరిమానాల పేరుతో 50 వేల రూపాయలు గుంజుతోందని విమర్శించారు. ప్రభుత్వం అడ్డగోలుగా విడుదల చేసిన జీవో నెంబర్ 21, 31 రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న పోలీస్ ఈ చలనాలు రద్దుచేసి, దరఖాస్తు చేసుకున్న డ్రైవర్లకు జగన్ అన్న ఇల్లు ఇవ్వాలని, పెంచిన డీజిల్, పెట్రోల్ వంటగ్యాస్ ధరలు, రద్దు చేసి ఆటో డ్రైవర్ కి జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు లేనిపక్షంలో దశల వారిగా ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నగర ప్రధాన కార్యదర్శి పడాల గోవింద్ మాట్లాడుతూ విశాఖనగరంలో ఆటోలకి పార్కింగ్ స్థలాలు ఇవ్వాలని, ప్రైవేటు ఫైనాన్సర్లు అక్రమంగా వేస్తున్న ఓడీలు, వడ్డీలు రద్దుచేసి అప్పులు తీర్చిన ఆటోలకు క్లియరెన్స్ లెటర్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్‌ను దోపిడీ చేస్తున్న ప్రైవేట్ ఫైనాన్సర్లపై నగర పోలీసు ఉన్నతాధికారులు చట్టపరమైన చర్యలు తీసుకొని ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని కోరారు పెట్రోల్ బంకుల్లో కల్తీలు అక్రమ కొలతలపై విజిలెన్స్ అధికారులు దృష్టిసారించాలని అన్నారు. రవాణా శాఖ అధికారులు ఎఫ్ సి లు కి వెళ్లే ఆటో డ్రైవర్ల నుండి అక్రమంగా వసూలు చేస్తున్న వేలాది రూపాయలు అవినీతిని అరికట్టి ఆటో డ్రైవలర్ ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ధర్నాలో రావి కృష్ణ, కేలం శివ, వై.వెంకట్, చంటి, వివి కృష్ణ, లక్ష్మణ్, అప్పల నాయుడు, గురుమూర్తి, శ్రీను, చిన్న రెడ్డి, హెడ్ శేఖర్, అప్పారావు, శివాజీ, మురళి, చంద్రరావు, కెల్లా రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో శాంతిభద్రతలు క్షీణించాయని గవర్నర్ కు టీడీపీ ఫిర్యాదు



రాష్ట్రంలో మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని టీడీపీ నేతలు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కు ఫిర్యాదు చేశారు. టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్, మాజీ మంత్రులు ఆనంద్ బాబు, కొల్లు రవీంద్ర తదితరులు గవర్నర్ ను కలిసిన వారిలో ఉన్నారు. గవర్నర్ ను కలిసిన అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, గతంలో ఎన్నడులేని విధంగా బలహీనవర్గాలపై దాడులు జరుగుతున్నాయన్నారు. రాయలసీమలో మైనార్టీలపై దాడుల అంశాన్ని గవర్నర్ కు వివరించినట్లు చెప్పారు. దాడుల అంశంపై కమిటీ వేసి విచారణ చేపట్టాలని కోరినట్లు తెలిపారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండర్ సంఖ్య : SANDT_CAMC_23_EI_MEDHA_09, తేదీ : 02.06.2023

పని పేరు : "వాల్తెయిర్ డివిజన్‌లోని 09 స్టేషన్లలో 3 (మూడు) సంవత్సరాల కాలానికి ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ సిస్టమ్ (మేధా మేక్) కోసం సమగ్ర వార్షిక నిర్వహణ ఒప్పందం" స్థానాలు : (1) సిలకిజోరి (SZY), (2) దిమ్మిలి (DMK), (3) బడే అరపూర్ (BDXX), (4) తోకపాల్ (TPQ), (5) జైపూర్ (JYP), (6) ఛత్రిపుట్ (CTS), (7) కరకవలస (KVLS), (8) లక్ష్మీపూర్ రోడ్ (LKMR), (9) చరములకుసుమి (CCJS).

ప్రకటన విలువ : ₹ 1,17,69,921.00, బయానా : ₹ 2,08,900.00, టెండర్ డాక్యుమెంట్ ధర: ₹ 5,900.00, పని పూర్తి చేయు కాలం: 36 నెలలు.

బిడ్డింగ్ ప్రారంభ తేదీ : 09.06.2023, టెండరు ముగింపు తేదీ & సమయం: 23.06.2023, 1500 గంటలు.

ఈ టెండర్కు వ్యతిరేకంగా మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు స్వీకరించబడిన ఏదైనా మాన్యువల్ ఆఫర్ విస్మరించబడుతుంది.

ఇ-టెండర్ పత్రాలతో సహా పూర్తి సమాచారం వెబ్‌సైట్ : http://www.ireps.gov.in

PR-249/O/23-24 డివిజనల్ సిగ్నల్ & టెలికాం. ఇంజనీర్/టెలి/వాల్తెయిర్


## ఆరిలోవ సమాచారమ్

### ఆరిలోవలో ఆసుపత్రులు

1. అపోలో హాస్పిటల్
2. అపోలో క్యాన్సర్ హాస్పిటల్
3. జిమ్స్ హాస్పిటల్
4. వర్మ హాస్పిటల్
5. ఓ మెగా హాస్పిటల్
6. యూనిక్ హాస్పిటల్
7. రెయిన్ బో హాస్పిటల్
8. ఎం.బి హాస్పిటల్
9. జి.జె. హాస్పిటల్
10. పినాకిల్ హాస్పిటల్
11. స్టార్ హాస్పిటల్
12. హెచ్‌సిజి క్యాన్సర్ హాస్పిటల్
13. సాయిచైతన్య హాస్పిటల్
14. క్యూ1 హాస్పిటల్
15. కేర్ హాస్పిటల్
16. వింద్రా హాస్పిటల్
17. సాయి గోదావరి హాస్పిటల్
18. ఎల్.వి.ప్రసాద్ హాస్పిటల్
19. విమ్స్ హాస్పిటల్
20. ఎస్.కె.హాస్పిటల్
21. నవ్యా హాస్పిటల్
22. మాధురి హాస్పిటల్
23. కావ్య హాస్పిటల్
24. సుచిత్రా ఈఎన్‌టీ హాస్పిటల్

## ఏపీ జేఏసీ అమరావతి ఎప్పుడూ పాత పెన్షన్ విధానానికే కట్టుబడి ఉంటుంది: బొప్పరాజు

డిమాండ్ల సాధన కోసం ఉద్యోగ సంఘాల నాయకత్వాలు కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని, అలాంటి ఐక్య ఉద్యమాలతోనే సత్ఫలితాలు వస్తాయని ఏపీ జేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. ఏపీ జేఏసీ ఎప్పటికీ కూడా పాత పెన్షన్ విధానానికే కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

ఉద్యోగులు ఎప్పుడు పోరాటం చేసినా తాము వారి వెంట నిలిచామని, ఇంతకుముందు ఉన్నాం, ఇకపైనా వెంట నడుస్తామని అన్నారు. ఈ విషయంలో తాము ఎప్పటికీ వెనుకంజ వేయలేదని తెలిపారు.

"కానీ మీరే... ఎవరైతే ద్రోహం చేస్తారో, ఎవరైతే నష్టం చేస్తారో... వారి వెంటే నడుస్తున్నారు. దయచేసి వాట్సాప్ ఉద్యమాలు మానండి. వాట్సాప్ ఉద్యమాలు చేస్తేనో, మమ్మల్ని నిందిస్తేనే సమస్యలు పరిష్కారం కావు. అవసరమైనప్పుడు ఉద్యమాలకు సిద్ధం కండి... మన సమస్యలు పరిష్కరించుకునే బాధ్యత మేం తీసుకుంటాం.

92 రోజుల పాటు అన్ని జిల్లాల్లో ఉద్యమాలు జరిగాయి. 47 డిమాండ్లకు గాను 37 డిమాండ్లకు లిఖిత పూర్వక పరిష్కారం లభించింది. వీటికి ఉత్తర్వులు కూడా వచ్చాయి. కొన్ని డిమాండ్లకు కేబినెట్ ఆమోదం కూడా తీసుకున్నాం. మన డిమాండ్లలో 80 శాతం మేర సాధించుకున్నాం. మిగిలిన పది డిమాండ్ల విషయానికొస్తే, సంబంధిత సెక్రటరీ వద్ద చర్చలకు వెళ్లాలి. ఇదే నమ్మకంతో ముందుకెళదాం" అని బొప్పరాజు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

## అన్ని అంశాలను ఆమోదించిన స్థాయీ సంఘం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సమావేశం గురువారం స్టాండింగ్ కమిటీ చైర్పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జివిఎంసి స్థాయీ సంఘ సమావేశాన్ని సమావేశ మందిరంలో నిర్వహించారు. స్థాయీ సంఘం అజెండాలో 22 అంశాలు, 2 టేబుల్ అంశాలు పొందుపరిచారని, అందు టేబుల్ అంశాలతో పాటు అని అంశాలు ఆమోదం పొందాయని చైర్పెర్సన్ తెలిపారు. ప్రజారోగ్యపు విభాగానికి సంబంధించి జి-20 సదస్సుకు, చందనోత్సవానికి అదనంగా తాత్కాలికంగా పారిశుధ్య పనులకు సిబ్బంది ఏర్పాటు, 30 రోజులలో డోర్ టు డోర్ చెత్త వాహనం ఏర్పాటు, పారిశుధ్య కార్మికులకు ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకాలకు ప్రీమియం చెల్లింపునకు, విలీన పంచాయతీలోని సిబ్బంది కొనసాగింపు, 30 రోజులకు తాత్కాలికంగా పందుల నిర్మూలనకు కావలిసిన సిబ్బంది, వాహనము ఏర్పాటుకు, పొరుగు సేవలకు సేవా రుసుం చెల్లింపు సుమారు రూ.114.50లక్షలు ఆమోదం తెలిపారని, ఐ.టి. విభాగపు టెలీకాన్ఫరెన్స్ నిర్వహణకు రూ. 8.00లక్షలు, ఉద్యోగుల సర్వీసుకు సంబంధించి 17, 18, 19 అంశాలు షరతులతో కూడిన అనుమతులు మొదలైన వాటికి ఆమోదం తెలిపారన్నారు. రెవెన్యూ విభాగానికి చెందిన లీజుల పొడిగింపు తో పాటు తదితర అంశాలను ఆమోదించారన్నారు.

ఈ సమావేశంలో స్థాయి సంఘం సభ్యులతో పాటు అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసి రావు, డిసి(రెవెన్యూ) ఫణిరాం, సీఎంఓహెచ్ డాక్టర్ నరేష్ కుమార్, కార్యదర్శి నల్లనయ్య, జోనల్ కమిషనర్లు బొడ్డేపల్లి రాము, కనక మహాలక్ష్మి, శివప్రసాద్, సింహాచలం, ఆర్జీవీ కృష్ణ, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ సి వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాపీరైట్ చట్టంపై జాతీయ వెబినార్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల, ఇనిస్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సంయుక్తంగా 'ఏఐ జెనరేటెడ్ వర్క్స్- ఆథర్‌షిప్ అండ్ ఓనర్‌షిప్ అండర్ ద కాపీరైట్ ఏక్ట్, 1957' అంశంపై ఒకరోజు జాతీయ వెబినార్‌ను నిర్వహించింది. డిపిఐఐటి-ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం మాట్లాడుతూ సదస్సులో 18 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 862 మంది విద్యార్థులు, అధ్యాపకులు, న్యాయవాదులు, ఐపి నిపుణులు పాల్గొన్నారన్నారు. కాపీరైట్ చట్టం, ఏఐ జనరేటెడ్ వర్క్స్ తదితర అంశాలు మానవ జీవితంపై ఎటువంటి ప్రభావాన్ని చూపుతాయి అనే అంశంపై ప్రసంగించారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా జ్ఞానాన్ని సృష్టించిన వారికి, ఆవిష్కరించిన వారికి కొన్ని ప్రత్యేకమైన హక్కులు ఉండాల్సిన అవసరాన్ని వివరించారు.మేధో హక్కుల పరిరక్షణలో కాపీరైట్ చట్టం ఉపయోగాన్ని తెలియజేశారు.

ముఖ్య అతిథి ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ రచయితలు, కళాకారులు, డిజైనర్లు, కంపోజర్లు ఇతర సృజనాత్మక వ్యక్తుల కాలాన్ని, మేధస్సును పరిరక్షించే దిశగా ప్రత్యేక హక్కుల అవసరాన్ని తెలియజేశారు. ఏఐ, చాట్ జిపిటి, చాట్‌బోట్ వంటి నూతన సాంకేతికతలు ఆవిర్భావంతో ఎదురయ్యే కాపీరైట్ చట్టాల అవసరం, నూతన సవాళ్లను వివరించారు. అనంతరం నిర్వహించిన సాంకేతిక ప్రసంగాలలో భారత ప్రభుత్వ రిజిస్ట్రార్స్ ఆఫ్ కాపీరైట్ పూర్వ జాయింట్ సెక్రటరీ డాక్టర్ జి.ఆర్ రఘువేందర్ నూతనంగా ఏఐ సాంకేతిక ఆవిర్భావంతో ఎదురయ్యే సవాళ్లు, చట్టపరమైన అంశాలను విపులీకరించారు.

## రూ.500 నోట్ల ఉపసంహరణపై క్లారిటీనిచ్చిన ఆర్బీఐ



ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 2000 నోట్లను ఉపసంహరిన్తున్నట్లు ప్రకటన చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే ఈ నేపథ్యంలో 500 రూపాయల నోట్లు కూడా ఆర్బీఐ ఉపసంహరించుకుంటుందని వార్తలు మొదలయ్యాయి. ఇప్పటికే 2000 నోట్లనే ఉపసంహరించుకున్న ఆర్బీఐ చాలా మంది డిపాజిట్లు మార్పిడి రూపంలో బ్యాంకులకు చేరవేస్తున్నారు.

2000 రూపాయల నోటు ఉపసంహరణకు సెప్టెంబర్ 30వ తేదీ వరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గడువు ఇచ్చింది. ఈ నేపథ్యంలో 500 నోట్లు కూడా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉపసంహరించుకుంటుందని సోషల్ మీడియాలో కొంతమంది వైరల్ చేస్తున్నారు. దీనినీ నమ్మిన కొంతమంది 500 రూపాయలు కూడా బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తున్నారు.

500 రూపాయల వందల నోటు ఉపసంహరణపై తాజాగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పష్టతనిచ్చింది. రూ.500 నోట్లను ఉపసంహరించుకోవడం రూ.1000 నోట్లను తిరిగి ప్రవేశపెట్టడం వంటి ఆలోచన లేదని చెప్పింది. ఇటువంటి ఊహాగానాలను వ్యాప్తి చేయవద్దని సూచించింది. ఇక ఇప్పటికే 2000 రూపాయల నోట్లు 50 శాతం బ్యాంకులకు చేరినట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తి కాంత దాస్ తెలిపారు.

వీటి విలువ రూ.1.80 లక్షల కోట్లుగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితిని బట్టి చూస్తే నోట్లన్నీ దాదాపు 85 శాతం డిపాజిట్ల రూపంలోనే బ్యాంకు ఖాతాల్లోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వీటిని మార్చుకునేందుకు సెప్టెంబర్ 30 వరకు గడువు ఉందని.. అయినప్పటికీ చివరి నిమిషం వరకూ వేచి ఉండవద్దని పౌరులకు సూచించారు.

మరోవైపు 2018 మార్చి 31 నాటికి గరిష్ఠంగా రూ.6.73 లక్షల కోట్ల మేర రూ.2.000 నోట్లు చలామణిలో ఉన్నట్లు అంచనా వేశారు. అయితే 2023 మార్చి 31 నాటికి కేవలం రూ.3.62 లక్షల కోట్లు మాత్రమే చాలామణిలో ఉన్నట్లు ఆర్బీఐ అంచనా వేసింది. తాజాగా వీటిలో సగం ఇప్పటికే బ్యాంకులకు చేరిందని తెలిపింది. ఉప సంహరణ ప్రకటన చేసిన కేవలం 20 రోజుల్లోనే సగం నోట్లు వెనక్కి రావడం గమనార్హం.

## సముద్రాల సహజత్వాన్ని కాపాడుకుందాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సముద్రాల సహజత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జివిఎంసి అదనపు కమీషనర్ డాక్టర్ వి సన్యాసిరావు తెలిపారు. గురువారం ఆయన విశాఖ ఆర్కే బీచ్ లో యాక్సిస్ బ్యాంక్ ఆధ్వర్యంలో "వరల్డ్ ఓషన్స్ డే" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ సముద్రాల సహజత్వాన్ని కోల్పోకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నీరు లేనిదే జీవం లేదని అలాగే సముద్రం లేనిదే హరిత భూమి లేదన్నారు. భూమి ఉపరితలంపై మూడు భాగాలు నీరు నిండి ఉందని, సముద్రాల ద్వారా 70% ఆక్సిజన్ లభిస్తే, అడవుల వలన 28% ఆక్సిజన్ లభిస్తుంది అన్నారు. భూమిపై ఉష్ణోగ్రతను తగ్గించేందుకు సముద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. నేడు సముద్రాలు ఎంతో కలుషితమవుతున్నాయని అందులో చేపల కంటే ప్లాస్టిక్ వ్యర్థాలే అధికంగా ఉన్నాయని, సముద్రాన్ని నమ్ముకుని ఎంతో మంది జీవనోపాధి పొందుతున్నారని, ప్రపంచంలో ఉష్ణోగ్రత పెరుగుదల వలన ఇప్పటికే కొన్ని జీవులు అంతరించిపోయి సముద్ర గర్భంలో కలిసిపోయాయని, సముద్ర చట్టాల సమన్వయంతో ప్రతి ఏటా జూన్ 8వ తేదీన "వరల్డ్ ఓషన్స్ డే" జరుపుకుంటున్నామన్నారు. అందువలన ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సముద్రాలు కలుషితం అవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ విజయ లక్ష్మి, జివిఎంసి ఏఎంవోహెచ్ డాక్టర్ రాజేష్, క్లస్టర్ హెడ్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, చందా శ్రీనివాస రావు, మార్కెటింగ్ హెడ్ బి ఉదయ కుమార్, మనం-వనం డైరెక్టర్ శారదా దేవి, యాక్సిస్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీ తెలుగు అందిస్తోన్న సరికొత్త సీరియల్ మావారు మాస్టారు జూన్ 12 న ప్రారంభం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తెలుగు రాష్ట్రాల ప్రజలకు 24 గంటలూ వినోదం పంచే జీ తెలుగు మరో సరికొత్త సీరియల్తో మీ ముందుకు రానుంది. ఆసక్తికరమైన మలుపులు, అదిరిపోయే ట్విస్ట్ లతో సాగే సీరియల్స్ను అందిస్తున్న జీ తెలుగు మరో ఆసక్తికరమైన అంశంతో సాగే సీరియల్ను వీక్షకులకు అందించేందుకు సిద్ధమైంది. చదువుపై ఇష్టంతో నలుగురికీ బోధించే టీచర్నే పెళ్లాడలని కలలు కనే ఓ అమ్మాయి.. తన కొడుకు నలుగురికీ బతకడం నేర్పించే బడిపంతులని గర్వపడే ఓ తల్లి, వారిద్దరి అంచనాలకు అందని ఉద్యోగం చేస్తూ వేదన చెందే వ్యక్తి జీవితంతో ముడిపడిన కథతో సాగే సీరియల్ మావారు మాస్టారు. ప్రేక్షకులకు తమ స్కూల్ డేస్ ను గుర్తుచేస్తూ మనసుకి హత్తుకునే కథనంతో సాగే మావారు మాస్టారు, సోమవారం నుండి శనివారం వరకు ప్రతిరోజు 07:30 గంటలకు, జూన్ 12న ప్రారంభం ప్రసారం కానున్నది.జీ తెలుగు అందిస్తున్న ఈ కొత్త సీరియల్ భార్యాభర్తలు, అత్తాకోడళ్ల బంధానికి సరికొత్త అర్థం చెబుతుంది. టీచర్నే పెళ్లి చేసుకోవాలని కలలు కనే శ్రీవిద్య, కొడుకు అందరూ గౌరవించే ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నాడని సంతోషించే పార్వతి, తల్లి సంతోషం కోసం అబద్ధం చెప్పి వేదన చెందే గణపతి వంటి ప్రధాన పాత్రలతో ఈ కథ ముడిపడి ఉంటుంది. శ్రీవిద్యగా సంగీత కల్యాణ్కుమార్ నటిస్తుండగా, పార్వతిగా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన, జీ తెలుగు రక్తసంబంధం సీరియల్తో వీక్షకులను అలరించిన ప్రముఖ నటి మీనా కుమారి నటిస్తున్నారు. గణపతిగా పృథ్వీరాజ్ తెలుగు ప్రేక్షకుల ముందుకు రానున్నారు. పాపులర్ నటుడు కౌశిక్ ఓ కీలకపాత్రలో కనిపించనున్నారు.

## 4వ జోన్ లో బహిరంగ వేలం ప్రకటన

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 4వ జోన్ కు సంబంధించిన దిగువ తెలుపబడిన దుకాణాలకు, కళ్యాణ మండపాలకు, క్యాంటీన్ కు తేదీ.20-06-2023న ఉదయం 11.00గంటలకు 4వ జోన్ కార్యాలయంలో బహిరంగ వేలం జరుపబడునని జోనల్ కమిషనర్ శివప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. 31వ వార్డులో టిఎస్‌అర్ వాణిజ్య సముదాయం (మొదటి అంతస్తు)లో 4(యస్.బి), 5, 6, 7, 10, 11, 14, 12(ఎస్.టి), 16(డబ్ల్యు.ఎం.), 17(జనరల్), 18(ఎస్.సి) కింద అంతస్తులో 31, 47(జనరల్), వార్డు నెంబర్-35లో స్ప్రింగ్ రోడ్డు వద్ద ఉన్న డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయం కింద అంతస్తులో 9 , 10 , 11, 12 (జనరల్), 15 (ఎస్.సి.), మొదటి అంతస్తులో 1(ఎస్.సి), 2(ఎస్.సి), 3 నుండి 7వరకు, 9 నుండి 14, 15(జనరల్), పూర్ణ మార్కెట్ మెయిన్ రోడ్ లో ఉన్న బుబాస్ ఫర్నిచర్ వాణిజ్య సముదాయం దుకాణం నెంబర్-2 (గ్రౌండ్ ఫ్లోర్), వేలం వేయబడును. వార్డు నెంబర్-31లో జగదాంబ వాణిజ్య సముదాయం నందు 1, 2, 3, 4, 5, 14, 13(ఎస్.టి), వార్డు నెంబర్-35లో ఓల్డ్ బస్టాండ్ పేజ్-2 దుకాణం నెంబర్లు 1 నుండి 6, 8, 10, 11,13, 14, 15(జనరల్), 7(ఎస్.సి), 9(ఎస్.టి), 12(ఎస్.సి), వార్డు నెంబర్-39లో లక్ష్మీ టాకీస్ దగ్గర పద్మ నగర్ వాణిజ్య సముదాయములో 1, 3, 7, 6, 11, 12(జనరల్), 8(ఎస్.సి), 31వ వార్డులో జోన్-4 జివిఎంసి ఆఫీసు వద్ద సూర్యా భాగ్ వాణిజ్య సముదాయం నందు 8 (గ్రౌండ్ ఫ్లోర్), మొదటి అంతస్తు దుకాణం-9, వార్డు నెంబర్-37 లోని రెల్లి వీధి వాణిజ్య సముదాయంలోని దుకాణం నెంబర్ 1, 2, 4, జడ్జీ కోర్ట్ ఎదురుగా ఉన్న వాణిజ్య సముదాయంలోని దుకాణం నెంబర్-8(జనరల్), 36వ వార్డులో అంబేద్కర్ కళ్యాణ మండపం, రెల్లి వీధి షిప్ మార్కెట్(రోడ్ సైడ్), జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ఉన్న క్యాంటీన్ కు బహిరంగ వేలంపాట నిర్వహించబడును. కావున ఆసక్తి గల వ్యక్తులు, సంస్థలు పైన తెలుపబడిన తేదీలలో 4వ జోనల్ కార్యాలయంలో జరుగు వేలంపాటలో పాల్గొన వలసినదిగా జోనల్ కమిషనర్ తెలియజేశారు. పూర్తి వివరాలు కొరకు 4వ జోన్ కార్యాలయపు పనివేళలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు పర్యవేక్షణ అధికారిని సంప్రదించవలసినదిగా కోరారు.

# రామ తులసి, కృష్ణ తులసి



రామ తులసి, కృష్ణ తులసిలు రెండు ఉన్నాయి. ఇందులో తులసి ఆకులు తియ్యగా ఉంటాయి. ఇది ముదురు రంగులో ఉంటుంది. ముదురు ఆకుపచ్చ, ఊదా రంగు ఆకులతో, ఊదా కాండం కలిగి ఉంటుంది. ఇందులోని ఔషధ గుణాలు అన్నీ ఇన్నీ కావు. ఇతర తులసిలతో పోలిస్తే ఈ ఆకుల్లో చేదు తక్కువగా ఉంటుంది.

**తులసి రకాలు..** రామ తులసి, కృష్ణ తులసి.. రెండు రకాలు కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని నిపుణులు చెబుతున్నారు. జ్వరం, చర్మ వ్యాధి, జీర్ణ క్రియ, జీవక్రియ, రోగనిరోధక శక్తికి రెండూ కూడా సాయపడతాయి. ఇది ఒత్తిడి సమస్యల్ని కూడా తగ్గిస్తాయి. తులసి నీరు తాగడం వల్ల శరీరంలో కొవ్వు తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. నోటి దుర్వాసన ఉన్నవారికి తులసి చక్కని ఔషధం. దగ్గు, జలుబుతో బాధపడే వారు క్రమం తప్పకుండా దీనిని తీసుకోవడం వల్ల ఆ సమస్యని దూరం చేసుకోవచ్చని చెబుతున్నారు.

**ఉదయాన్నే తులసి తింటే..** రోజు ఉదయం పరగడపున రెండు, మూడు తులసి ఆకులు తింటే ఎన్నో సమస్యలు దూరమవుతాయి. మానవులకి ప్రకృతి ఇచ్చిన వరం ఈ తులసి. రామ తులసి తినడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. కృష్ణ తులసి తినడం వల్ల శ్వాస కోశ సమస్యలు, చర్మ వ్యాధులు ఇతర సమస్యలు దూరమవుతాయి. రెండూ కూడా అనేక లక్షణాలను కలిగి మానవ జాతికి సహజ వైద్యం చేసేవిగా ఉంటాయి.

**రామ తులసితో లాభాలు..** రామతులసి తీసుకోవడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. దీనిని తీసుకోవడం వల్ల అనేక సమస్యలు తగ్గుతాయి. ఒత్తిడి, అధిక రక్తపోటు, క్యాన్సర్ నిరోధక గుణాలను కలిగి మంచి ఆరోగ్యం, జీర్ణక్రియను ప్రోత్సహిస్తుందని ఆయన చెప్పారు. వీటిని తినడం వల్ల చాలా లాభాలు ఉంటాయి. కచ్చితంగా రెగ్యులర్‌గా తీసుకోవడం చాలా మంచిదని అయితే ఉదయాన్నే తీసుకోవడం మంచిది.

**కృష్ణ తులసితో లాభాలు:** మరోవైపు, జలుబు, దగ్గు సమస్యలతో బాధపడే పిల్లలకు కృష్ణ తులసిని తినిపించడం చాలా మంచిది. దీని వల్ల జ్వరం కూడా తగ్గుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు గుండె ఆరోగ్యానికి, షుగర్ పేషెంట్స్‌కి కూడా మేలు చేస్తాయి. చర్మాన్ని ప్రకాశవంతంగా మెరిసేలా చేసి, జుట్టుని పొడవుగా, మందంగా చేస్తుంది. కాబట్టి దీనిని తీసుకోవడం వల్ల ఆరోగ్యమే కాదు, అందం కూడా పెరుగుతుంది. వీటిని తీసుకోవడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు.

**ఎలా తీసుకోవాలంటే..** రోజూ ఉదయాన్నే తులసి ఆకులని ఖాళీ కడుపుతో తీసుకోవడం చాలా మంచిది. అదే విధంగా ఈ ఆకులతో టీ చేసుకోవడం కూడా మంచి పద్ధతే. రక్త శుద్ధీకరణకు ఇది చాలా మంచిది. అయితే ఈ ఆకులను నమలడం కంటే అలా మింగితే ఎక్కువ ప్రయోజనాలని చెబుతున్నారు.

# బరువు తగ్గించే అల్పాహారం




ఉదయం మనం తీసుకునే బ్రేక్‌ఫాస్ట్ చాలా ముఖ్యమైన ఆహారం, దానిలో ఏమి తింటున్నామనేది చాలా ఇంపార్టెంట్. మనం ఉదయం తీసుకునే ఆహారం ఆ రోజంతా పని చేయడానికి కావాల్సిన శక్తిని, ఉత్సాహాన్ని అందిస్తుంది. అందుకే, బ్రేక్‌ఫాస్ట్ స్కిప్ చేయవద్దని నిపుణులు సూచిస్తూ ఉంటారు. చాలా మందికి ఉదయాన్నే.. టీ, కాఫీ తాగితేనే గానీ మనసు ప్రశాంతంగా ఉండదు. కానీ, ఈ అలవాటు ఆరోగ్యానికి ఎంతగానే హాని చేస్తుంది. మన బ్రెక్‌ఫాస్ట్ రెసిపీస్‌లో ఎక్కువగా చాయ్- పరాటా, పూరీ-వెజిటబుల్, జామ్ - బ్రెడ్, ఇడ్లీ- చట్నీ ఎక్కువగా ఉంటాయి. ఇవి మన కడుపును నింపుతాయి కానీ, మన శరీరానికి అవసరమైన పోషకాలు అందించవు. మెరుగైన ఆరోగ్యం కోసం.. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో హెల్తీ ఫ్యాట్ అధికంగా ఉండే ఆహారం చేర్చుకోవాలని ప్రముఖ పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా అన్నారు. ఉదయం నానబెట్టిన బాదం తీసుకోమని పెద్దలు చెబుతారని, దీని వెనుకు చాలా కారణాలు ఉన్నాయని లవ్‌నీత్ బాత్రా అన్నారు. ఉదయం పూట ఆరోగ్యకరమైన కొవ్వులు తీసుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పరిశోధనలు చెబుతున్నాయి.

**షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది..** ఉదయం పూట హెల్తీ ఫ్యాట్స్ తీసుకుంటే.. రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయని పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా అన్నారు. ఆరోగ్యకరమైన కొవ్వులు.. బ్రెడ్ షుగర్ లెవల్స్‌ను నియం త్రించడంలో సహాయ పడతాయి. వీటిలో కార్బోహైడ్రేట్లు లేనందున, రక్తంలో షుగర్ లెవల్స్ పెరగవు. హెల్తీ ఫ్యాట్స్ ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను మెరుగుపరుస్తుంది.

**బరువు తగ్గుతారు..** హెల్తీ ఫ్యాట్స్ మీకు ఎనర్జీనిస్తాయి. ఉదయం పూట ఇవి తీసుకుంటే.. మీ కడుపు ఫుల్‌గా ఉన్న ఫీలింగ్ ఉంటుంది. దీని కారణంగా, ఆకలి తక్కువగా వేస్తుంది. మీరు ఎక్కువగా ఆహారం తీసుకోకుండా, హెల్తీ ఫ్యాట్స్ నియంత్రిస్తాయి. మీరు బరువు తగ్గడానికి హెల్తీ ఫ్యాట్స్ సహాయపడతాయి.

హార్మోన్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది..

హెల్తీ ఫ్యాట్స్ హార్మోన్ల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి, మన శరీరం పోషకాలను ఈజీగా గ్రహించుకునేలా చేస్తాయి. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో హెల్తీ ఫ్యాట్స్ తింటే.. గట్ లైనింగ్ మెరుగుపడుతుంది. దీనివల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

**మానసిక ఆరోగ్యానికి మంచిది..** ఉదయం హెల్తీ ఫ్యాట్ తీసుకుంటే.. మానసిక ఆరోగ్యాం మెరుగుపడుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతుంది. హెల్తీ ఫ్యాట్స్ శరీర ఉష్ణోగ్రతను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇది మలబద్ధకాన్ని దూరం చేయడానికి సహాయపడుతుంది.

**ఏమి తినాలి..** మీ బ్రేక్‌ఫాస్ట్‌లో హెల్తీ ఫ్యాట్స్ చేర్చుకోవడానికి.. మీరు రాత్రిపూట నానబెట్టిన బాదం, వాల్‌నట్, జీడిపప్పు తీసుకోండి. కొబ్బరి నూనె, ఆవు నెయ్యి, కొబ్బరి, అవకాడో తీసుకున్నా మీ శరీరానికి హెల్తీ ఫ్యాట్స్ అందుతాయి.

# వెనిగర్‌తో మరక మాయం




వైట్ వెనిగర్ అందరి వంటగదిలో సాధారణంగా ఉంటుంది. దీన్ని చాలా వంటల్లో వాడుతూ ఉంటాం. వెనిగర్ వంటల టేస్ట్ పెంచడానికే కాదు, క్లీనింగ్ ఏజెంట్‌లా కూడా పనిచేస్తుంది. చాలా మంది ఇంటిని, వస్త్రాలపై మరకలను శుభ్రం చేయడానికి వెనిగర్‌ను ఎక్కువగా వాడుతూ ఉంటారు. వెనిగర్‌లో కెమికల్స్ ఉండవు, ఇది ఆరోగ్యానికి హానికరం కాదు, మనకు చాలా చీప్‌గా దొరుకుతుంది. వెనిగర్ పవర్ మొత్తం దాని ఎసిడిక్ గుణంలోనే ఉంది. దీనిలో ఉండే ఎసిటిక్ యాసిడ్‌కు 2.4 pH ఉంటుంది. ఇది మీ కిచెన్ ప్లాట్‌ఫామ్, మీ ఇంటి ఫ్లోర్, బట్టలపై ఉండే మరకలను క్లీన్ చేయడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. వెనిగర్ మన ఇళ్లు క్లీనింగ్ ప్రాసెస్‌ను ఈజీ చేస్తుంది. మరకలు పోగొట్టడానికి వెనిగర్ ఎలా వాడాలి,

**కాఫీ/ టీ మరకలు..** కాఫీ/ టీ మన బట్టల మీద పడటం, కొన్ని సార్లు అనుకోకుండా చేతి నుంచి జారి నేల మీద పడటం సాధారణంగా జరుగుతూనే ఉంటుంది. నేల మీద కాఫీ/టీ మరకలు పడితే వెనిగర్‌తో ఈజీగా మరకలు పోగొట్టొచ్చు. దీనికోసం, నీళ్లలో కొద్దిగా వెనిగర్ వేయండి. ఆ నీళ్లలో క్లాత్ ముంచి అక్కడ తుడవండి. మరకలు ఈజీ వదులుతాయి.

ఒకవేళ బట్టల మీద కాఫీ/టీ మరకలు పడితే.. దాన్ని వెనిగర్ సాల్యూషన్‌లో కొంత సేపు నానబెట్టండి. మరక మొండిగా ఉంటే.. 15 నుంచి 30 నిమిషాల వరకు సోక్ చేయండి. ఆ తర్వతా బయటకు తీసి, సబ్బుతో ఉతకండి. ఇలా చేస్తే బట్టల మీద మరకలు ఈజీగా వదులుతాయి

**గడ్డి మరకలు మాయం..** కొన్ని సార్లు పార్కుకు వెళ్లినప్పుడు, తోట పని చేస్తున్నప్పుడు బట్టలకు గడ్డి మరకలు అవుతూ ఉంటాయి. ఈ మరకలను ఈజీగా వదిలించడానికి వెనిగర్ హెల్ప్ అవుతుంది. అర బకెట్ నీళ్లలో ఒక కప్పు వెనిగర్ వేసి, మీ దుస్తులను అరగంటపాటు దానిలో నానబెట్టండి. ఆ తర్వాత సబ్బుతో బట్టలు ఉతకండి. ఇలా వాష్ చేస్తే.. మరకలు పూర్తిగా మాయం అవుతాయి.

**పరుపు మీద మరకలు ఉంటే..** కేవలం బట్టల మీదనే కాదు పరుపు మీద మరకలు, మచ్చలు ఉంటే.. వెనిగర్‌తో సులభంగా తొలగించవచ్చుఒక స్ప్రే బాటిల్ తీసుకొని అందులో వెనిగర్ వేయండి. ఆ తర్వాత మచ్చల మీద స్ప్రే చేయండి. బేకింగ్ సోడా తీసుకుని మరక మీద డైరెక్ట్‌గా అప్లై చేయండి దీనిని ఇలా ఒక ఎనిమిది గంటల పాటు వదిలేస్తే మరకలు పోవడమే కాకుండా బ్యాక్టీరియా కూడా తొలగి పోతుంది. పరుపు నుంచి వచ్చే దుర్వాసన కూడా పోతుంది.

**జ్యూస్ మరకలు..** మీ బట్టలపై జ్యూస్ మరకలు పడితే.. పావు బకెట్ నీళ్లలో కప్ వెనిగర్ వేసి మీ బట్టలు నానబెట్టండి. ఇలా చేస్తే మరకలు త్వరగా పోతాయి. బట్టల మీద వాంతుల మరకలు కూడా ఈ విధంగా తొలగించవచ్చు. అలానే టమాట మరకలు, రక్తం మరకలు, తుప్పు మచ్చలు కూడా వదిలిపోతాయి.

చిన్న పిల్లలు, పెట్స్ ఉన్న ఇంట్లో నేల మీద యూరిన్ మరకలు అవుతూ ఉంటాయి. యూరిన్ మరకలు తొలగించడానికి, ముందు పేపర్ టవల్‌తో తుడవండి. ఆ తర్వాత వైట్ వెనిగర్, బేకింగ్ సోడాను బౌల్‌లో వేసి, స్పాంజీతో మరక మీద పదిహేను నిమిషాల పాటు ఉంచండి. ఈ విధంగా చేస్తే.. యూరిన్ మరకలు ఈజీగా తొలగిపోతాయి.

# బీట్‌రూట్‌తో సామర్థ్యాన్ని పెంచుకోండి

వెయిట్ లాస్‌కు ప్రయత్నిస్తున్నవాళ్లకు రన్నింగ్ చాలా ముఖ్యమైన వ్యాయామం. చాలా మంది వేరే వర్క్అవుట్స్ కంటే.. రన్నింకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. ఎందుకంటే.. దీనికో పెద్ద క్యిలిక్యులేషన్స్, పెద్ద పెద్ద ఎక్విప్మెంట్ అవసరం లేదు. చక్కగా ఏ పార్కులోనే, ఖాళీగా ఉండే రోడ్డు పక్కన హాయిగా రన్నింగ్ చేయవచ్చు. కానీ చాలా మందికి, కొంతదూరం పరిగెట్టిన వెంటనే ఆయాసం వస్తుంది, పరిగెట్టలేక ఒక చోట కూర్చుండి పోతారు. వాళ్ల స్టామినా కొంతసేపటికే పూర్తైపోతుంది. పరిగెత్తడానికే కాదు, మనం ఏపని పూర్తి చేయడానికైనా స్టామినా అవసరం. మనకు స్టామినా సరిగ్గా లేకపోతే.. అనుకున్న ఏ ఒక్క పని సంతృప్తిగా, సంపూర్తిగా అవ్వదు. మనకు స్టామినా ఎక్కువగా ఉండాలంటే మన డైట్‌లో పోషకాహారం తీసుకుంటూ, క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ఉండాలి.

**స్టామినా అంటే ఏమిటి..?** ఎక్కువ సమయంపాటు శారీరక, మానసిక పనులు చేయడానికి మనకు సహకరించే బలం, శక్తిని స్టామినా అంటారు. మీకు పనిలో ఎదురయ్యే ఒత్తిడి, అసౌకర్యాన్ని ఎదుర్కోవడానికి, శక్తిని పెంచుకోవడానికి స్టామినా సహాయపడుతుంది. ఇది అలసట, నిస్సత్తువను దూరం చేస్తుంది.

బీట్‌రూట్ అథ్లెట్‌కు సూపర్ ఫుడ్‌లా సహాయపడుతుంది. ఇందులో ఉండే నైట్రేట్లు గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తాయి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. మీరు స్టామినా పెంచుకోవాలంటే.. మీ డైట్‌లో తరచుగా బీట్ రూట్ చేర్చుకుంటే మంచిది. దీనిలో శరీరానికి మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది మీరు వేగంగా, ఎక్కువ సేపు పరిగెత్తడానికి, ఏదైనా పని చేయడానికి సహాయపడతాయి. బీట్‌రూట్ మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌ను ఎక్కువగా ఉత్పత్తి చేస్తుంది. బీట్ రూట్ వ్యక్తి పనితీరును మెరుగుపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు. మీరు ప్రతి రోజూ బీట్ జ్యూస్ చేసుకుని తాగితే మంచిది.

**ఓట్స్..** మీరు ఉదయం పూట లాంగ్ రన్‌కు వెళ్తుంటే.. మంచి కార్బ్స్ ఉన్న ఓట్స్‌ను మీ డైట్‌లో చేర్చుకోండి. బరువు తగ్గాలనుకునేవారికి కార్బోహైడ్రేట్లు మంచివి కావని అందరూ అనుకుంటారు, కాని ఇది అన్ని సందర్భాల్లోనూ నిజం కాదు. అన్ని పిండి పదార్థాలు చెడ్డవి కాదని మీరు గుర్తుంచుకోవాలి. మీరు బరువు తగ్గడానికి, స్టామినా పెంచుకోవడానికి సరైన కార్బ్స్ ఉన్న ఆహార పదార్థాలను ఎంచుకోవాలి. ఓట్స్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. బరువు తగ్గడానికి బెస్ట్ ఛాయిస్. ఓట్స్ రక్తంలోని చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతాయి. ఓట్స్ మిమ్మల్ని చాలా సమయం పాటు ఎనర్జిటిక్‌గా, ఫిల్లింగ్‌గా ఉంచుతాయి. మీరు తరచూ ఓట్స్ తీసుకుంటే, మీ స్టామినా పెరుగుతుంది.

**అరటిపండు..** వ్యాయామానికి ముందు అరటిపండు తీసుకుంటే శక్తి లభిస్తుంది. అరటిలో ఫైబర్, కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. మీరు ఏదైనా రేస్‌లో, స్పోర్ట్ కాంపిటిషన్‌లో పాల్గొనే ముందు స్పోర్ట్స్ డ్రింక్ తీసుకోవడం కంటే అరటిపండు తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. అరటి శక్తిని పెంచడమే కాదు, శరీరానికి ఎన్నో పోషకాలు అందిస్తుంది. దీనిలో కొవ్వులు, కార్బ్స్, ఫైబర్,



పొటాషియం, ఫాస్పరస్, పెప్టిన్, సుక్రోజ్, ఫ్రక్టోజ్, గ్లూకోజ్, విటమిన్-సి, విటమిన్-బి6 పుష్కలంగా ఉంటాయి. దీనిలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది, డీహైడ్రేషన్, నొప్పుల నుంచి మిమ్మల్ని రక్షిస్తుంది.

**బ్రౌన్ రైస్..** బ్రౌన్ రైస్‌లో స్టార్చ్ తక్కువగా ఉంటుంది, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణం కావడానికి వైట్ రైస్ కంటే ఎక్కువ సమయం తీసుకుంటుంది. ఇది మీ కడుపుని చాలా కాలం పాటు నిండుగా ఉంచుతుంది. బ్రౌన్ రైస్ తీసుకుంటే.. మన బాడీ స్టామినా కూడా పెరుగుతుంది.

**పాలకూర..** నీరసం, అలసట, నిస్సత్తువకు ప్రాధాన కారణం పోషకాల లోపం. వేగంగా పరిగెత్తడానికి, పనులు చేయడానికి, దూర ప్రయాణాలు చేయడానికి పోషక ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. మీ స్టామినా పెంచడానికి పాలకూర అద్భుతంగా సహాయపడుతుంది. పాల కూరలో విటమిన్ ఎ, సి, ఇ, కె, ఐరన్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి మిమ్మల్ని ఫిట్‌గా ఉంచడంలో తోడ్పడతాయి.

# ఎల్లో ఫీవర్ గురించి తెలుసుకోండి



ఎల్లో ఫీవర్(పసుపు జ్వరం) అంటే? ఇదేదో కొత్త వ్యాధి అని మీరు ఆశ్చర్యపోవచ్చు. అయితే ఈ ఎల్లో ఫీవర్‌ని కూడా మామూలు ఫీవర్‌గా భావించి నిర్లక్ష్యం చేస్తున్నాం. ఈ ఎల్లో ఫీవర్ అంటే ఏమిటి, అది ఎలా వ్యాపిస్తుంది, ఎలాంటి లక్షణాలు మరియు ప్రభావాలను కలిగిస్తుందో ఇక్కడ వివరించబడింది.

ఎల్లో ఫీవర్ అనేది వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల వచ్చే జ్వరం. ఎల్లో ఫీవర్ డెంగ్యూని వ్యాపింపజేసే ఏడిస్ దోమ జాతికి చెందిన ఏడిస్ జాసిప్టి వల్ల వస్తుంది. వర్షాకాలంలో, ముఖ్యంగా వర్షాలు మరియు చలి కాలంలో పసుపు జ్వరం ఎక్కువగా వ్యాపిస్తుంది. దీనిని పసుపు తెగులు అని కూడా అంటారు. ఎల్లో ఫ్లూ సోకిన ఏడిస్ దోమ కాటు ద్వారా వ్యాపిస్తుంది.

లక్షణాలు పసుపు జ్వరం సాధారణంగా మన చర్మం మరియు కళ్ళపై కొన్ని లక్షణాల ద్వారా గుర్తించబడుతుంది. చర్మం మరియు కళ్ళు పసుపు రంగులో ఉంటాయి. ఇది ప్రాథమిక లక్షణం. అనోరెక్సియా, జ్వరం, ఫ్లషింగ్, తలనొప్పి, ఆర్థరైటిస్, కండరాల నొప్పి వాంతులు, వికారం ఉత్పన్నమవుతాయి. కొందరికి సరైన మందులతో రోజులో కోలుకుంటారు. కొందరు వ్యక్తులు ఒకటి లేదా రెండు రోజుల తర్వాత మళ్లీ లక్షణాలను అనుభవించవచ్చు. వారు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. లేకపోతే వ్యాధి తదుపరి దశకు వెళ్లడం ప్రారంభమవుతుంది.

వెంటనే చికిత్స చేయకపోతే తీవ్రమైన పరిణామాలు ఈ జ్వరం చికిత్స చేయకుండా వదిలేస్తే కొన్ని తీవ్రమైన సమస్యలను కూడా కలిగిస్తుంది. కళ్లు, ముక్కు మొదలైన ప్రాంతాల్లో రక్తస్రావం. కాలేయ సమస్యలు, గుండె లోపాలు, మూత్రపిండాల సమస్యలు, జుట్టు కారణంగా మలవిసర్జనలో ఇబ్బంది, మలంలో రక్తస్రావం ఏర్పడుతుంది ఇది వంటి తీవ్రమై వ్యాధి పరిస్థితులకు కూడా కారణం కావచ్చు

ఎలా గుర్తించాలి? దీని కోసం ప్రత్యేకమైన గుర్తింపు పద్ధతి లేదు. వైద్యులు సాధారణంగా మన చర్మం యొక్క లక్షణాలు మరియు రంగు మారడం ఆధారంగా ఈ పసుపు జ్వరాన్ని గుర్తిస్తారు. ఎల్లో ఫీవర్‌గా అనుమానించినట్లయితే, వారు రక్త పరీక్ష చేయడం ద్వారా ఈ విషయాన్ని నిర్ధారిస్తారు.

చికిత్స పద్ధతులు పసుపు జ్వరం కోసం నిర్దిష్ట చికిత్స లేదు. కరోనా మరియు డెంగ్యూ వంటి వైరల్ ఇన్ఫెక్షన్ల చికిత్స మాదిరిగానే, ఈ పసుపు జ్వరం కూడా దాని లక్షణాల ఆధారంగా చికిత్స చేయబడుతుంది. తీవ్రంగా డీహైడ్రేషన్‌కు గురైన వారికి రీహైడ్రేషన్ మందులు మరియు ద్రవ ఆహారాలు సిఫార్సు చేయబడతాయి. మలంలో రక్తం కారుతున్న వారికి జ్వరాన్ని తగ్గించేందుకు మందులు ఇస్తారు. ఒక్కో వ్యక్తికి వచ్చే లక్షణాలను బట్టి దీనికి చికిత్సా పద్ధతులు ఉన్నాయి. తరచుగా జ్వరాలు మరియు రోగనిరోధక శక్తి లేని వ్యక్తులు చలికాలం ప్రారంభంలో ఫ్లూ మరియు పసుపు జ్వరం వ్యాక్సిన్‌ను పొందడం ద్వారా ఈ ఫ్లూని నివారించవచ్చు.

ఎలాంటి ఆహారాలు తీసుకోవచ్చు? ఈ ఎల్లో ఫీవర్‌ను త్వరగా నయం చేయాలి మరియు ఆహారంపై దృష్టి పెట్టాలి. శరీరంలో వేడిని పెంచే ఆహారాలకు పూర్తిగా దూరంగా ఉండాలి. ముఖ్యంగా చికెన్ వంటకాలకు దూరంగా ఉండటం మంచిది. బదులుగా చేపల వంటకాలు తీసుకోవచ్చు. ప్రాసెస్ చేసిన ఆహారాలు మరియు ఆయిల్ ఫుడ్స్ మానుకోండి. ఎక్కువ నీళ్లు త్రాగుము. మంచినీళ్లు, పండ్లు ఎక్కువగా తీసుకోవచ్చు. ఆకుకూరలు, పండ్లు, ఆకుకూరలు మరియు బీన్స్ చాలా చేర్చండి. ఈ పసుపు జ్వరం వచ్చిన కొంతమందికి ఆకలి మందగిస్తుంది. అందుకోసం తినకుండా ఆకలికి దూరంగా ఉండాలి. సూప్, ఇడ్లీ వంటి తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవచ్చు.

# ఉపవాసానికి బ్లాక్ కాఫీ



చాలా మంది ఉదయం లేవగానే చేసే మొదటి పని ఒక కప్పు కాఫీ తాగడం. మన రోజువారీ జీవితంలో టీ మరియు కాఫీ ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. తమ ఇష్టానుసారం టీ, కాఫీలు తాగుతారు. కెఫిన్ కూడా రోజు మధ్యలో చాలా శక్తినిస్తుంది. కానీ అడపాదడపా ఉపవాసం పాటించే వారికి, కాఫీ తాగడం అనేది తెలివైన ఆలోచన కాదు. ఖచ్చితంగా చెప్పాలంటే, బ్లాక్ కాఫీ తాగడం అడపాదడపా ఉపవాసంతో అనుమతించబడుతుంది.

తక్కువ కేలరీల పానీయాలు ఉపవాస స్థితి నుండి మీ శరీరాన్ని విచ్ఛిన్నం చేయవు. అందువల్ల, వారు ఉపవాసం మరియు తినే సమయంలో సురక్షితంగా ఉండవచ్చు లేదా మీ పురోగతిని గణనీయంగా ప్రభావితం చేయకపోవచ్చు.

బ్లాక్ కాఫీ అనేది చాలా మంది డైటర్లు ఇష్టపడే పానీయం. బ్లాక్ కాఫీలో దాదాపు 2-3 కేలరీలు (మీ వద్ద ఉన్నదానిపై ఆధారపడి), కొన్ని ట్రేస్ ఖనిజాలు మరియు చాలా తక్కువ ప్రొటీన్లు ఉంటాయి. మీరు రోజుకు 2-3 కప్పులు మాత్రమే తింటుంటే, బరువు తగ్గడానికి ఆటంకం కలిగించే జీవక్రియ మార్పును ప్రారంభించడానికి కేలరీలు మరియు పోషక విలువలు సరిపోవు. కాబట్టి, బ్లాక్ కాఫీని సురక్షితంగా తీసుకోవాలి.

మీ ప్రధాన లక్ష్యం బరువు తగ్గడం అయితే కాఫీకి అదనపు ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కాఫీ తక్కువ కేలరీల పానీయం మాత్రమే కాదు, ఇది మీ ఆకలిని అణచివేయడంలో మరియు మీకు అనిపించే కోరికలను తగ్గించడంలో ఆశ్చర్యకరంగా బాగా పనిచేస్తుంది. మీ రోజువారీ జీవనశైలితో అడపాదడపా ఉపవాసం సమతుల్యం చేయడానికి ఇది ఒక గొప్ప మార్గం.

కాఫీ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఒక వ్యక్తి కాఫీ మరియు అడపాదడపా ఉపవాసం కలిపితే కొన్ని ప్రయోజనాలు ఉండవచ్చు. మెదడు పనితీరు మెరుగుపడడం, మంట తగ్గడం, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు తగ్గడం మరియు కాఫీ తాగడం వల్ల మెటబాలిక్ సిండ్రోమ్ వచ్చే ప్రమాదం తక్కువగా ఉంటుంది. కొన్ని క్లినికల్ ట్రయల్స్ మరియు జంతు అధ్యయనాలు కాఫీ తాగడం వల్ల డైటర్లు ఆటోఫాగిని వేగంగా సాధించడంలో సహాయపడతాయని కనుగొన్నారు. కాబట్టి, మీ ఉపవాసం / ఉపవాసం లేని విండోలో ఓ కాఫీ కప్పును జోడించడం సహాయకరంగా ఉంటుంది.

రోజుకు 2-3 కప్పుల కాఫీ మంచిది. అయితే, అతిగా తీసుకోవడం వల్ల మీకు కొన్ని దుష్ప్రభావాలు రావచ్చు. ఇది మీ క్యాలరీల గణనను చార్టుల నుండి తొలగించి, మీ డైట్‌ని హిట్ చేస్తుంది. చాలా కప్పుల కాఫీని తీసుకోవడం వల్ల తలనొప్పి, జీర్ణకోశ సమస్యలు, పెరిగిన హృదయ స్పందన రేటు, ఆందోళన మరియు నిద్ర ఆటంకాలు వంటి ఇతర దుష్ప్రభావాలతో ముడిపడి ఉంది.

ఇతర పరిమితులు కూడా ఉన్నాయి ఇలా చెప్పుకుంటూ పోతే, మీరు అడపాదడపా ఉపవాసంలో ఉన్నప్పుడు అన్ని రకాల కాఫీలను సులభంగా తీసుకోలేరు. గుర్తుంచుకోండి, కెఫీన్ ఒక చెడ్డ పదార్థం కానప్పటికీ, దానిని మీ కాఫీకి జోడించడం వలన అది అనారోగ్యకరమైనది కావచ్చు. ఎక్కువ చక్కెర, విప్పింగ్ క్రీమ్, టాపింగ్స్ (మీరు స్టోర్ కొనుగోలు చేసిన కాఫీని కలిగి ఉంటే) జోడించడం వల్ల మీ కేలరీల సంఖ్య పెరుగుతుంది. బెల్లం మరియు తేనె వంటి చక్కెర ప్రత్యామ్నాయాలు, కేలరీలు తక్కువగా ఉన్నప్పటికీ, మీ సిస్టమ్‌ను కలవరపరుస్తాయి.

ఎవరు కాఫీకి దూరంగా ఉండాలి? దీనిపై చాలా అధ్యయనాలు ఉన్నాయి. అధిక లేదా అధిక రక్తపోటు స్థాయిలు ఉన్నవారు అడపాదడపా ఉపవాసం సమయంలో కెఫీన్ నుండి ప్రయోజనం పొందలేరు. కెఫిన్ రక్తపోటు స్థాయిలను పెంచుతుంది,

# గిరిజనులకు పిలుపునిచ్చిన శాంతకుమారి



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** ఏపీ ఆదివాసి కాంగ్రెస్ చైర్ పర్సన్ పాచిపెంట శాంత కుమారి ఆదేశాల మేరకు అనంతగిరి మండలము దమ్ముకు సంత వద్ద. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వలన నిత్యవసర సరుకులు ధరలు భారీగా పెరిగిపోయా యని, నిరుద్యోగం బాగా పెరిగిందని, ఆర్థిక సంక్షోభంలో గిరిజనులు ఇబ్బంది పడుతున్నారని బిజెపి పార్టీ, వైసిపి పార్టీ విధానాలను ఎండగడుతూ రాష్ట్రం గిరిజనులకు అన్యాయం చేస్తూ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం బోయా, బెంతు, ఒరియా బీసీ.ఏ కులస్తులను గిరిజనుల జాబితాలో కలపడానికి తీర్మానం చేసింది.జి. ఓ. నెంబర్ 3 రద్దయి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా సుప్రీంకోర్టులో రీ-పిటిషన్ దాఖలు చేయకుండా వైసిపి రాష్ట్ర ప్రభుత్వము గిరిజనులకు అన్యాయం చేస్తోందన్నారు. ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వాలంటీర్లులను రెన్యువల్ చేయకపోవడం వలన రాష్ట్రంలో సుమారు 130 మంది విద్యార్థినీ విద్యార్థులు మరణించడం చాలా దురదృష్టకరం అన్నారు. వైసీపీ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు గిరిజన హక్కులు చట్టాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. వైసిపి పార్టీ ప్రజాప్రతినిధులు దీనిపైన నోరు మెదపకుండా ఉండడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గిరిజనులు మేలుకోవాలని శాంతకుమారి, గిరిజన హక్కులు చట్టాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన సుమారు 25 సమస్యలతో ముద్రించిన కరపత్రాలను పంచుతూ యువతీ యువకులకు వైసీపీ పార్టీ వలన గిరిజనులు చాలా మోసపోతూ, అన్యాయానికి గురవుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుని మేల్కోవాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో వైసిపి పార్టీకి ఓటు వేస్తే గిరిజనులు అధోగతి పాలవుతారని అన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ 1/70 చట్టానికి వైసిపి నాయకులు వెన్నుపోటు పొడుస్తున్నార న్నారు. అనంతగిరి మండలంలో భారీ అక్రమ కట్టడాలు బినామీలు చేపడు తున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు వైసీపీ ప్రజా ప్రతినిధులు. ఎటువంటి చర్య తీసుకోకుండా గిరిజన హక్కుల చట్టానికి భంగం కలిగిస్తున్నారని అన్నారు. గిరిజనుల హక్కుల చట్టాలు పటిష్టంగా అమలు చేయాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని గిరిజనులకు పిలుపునిచ్చారు.

# జూలై 15 నాటికి వైద్య కళాశాల భవనాలు పూర్తి కావాలి



**విజయనగరం:** జూలై 15వ తేదీ నాటికి వైద్య కళాశాల ప్రధాన భవనం, వసతి గృహాలను అందుబాటులోకి తీసుకురావాలని తరగతుల నిర్వహణకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి. ఆదేశించారు. గురువారం ఉదయం వైద్య కళాశాలను సందర్శించిన ఆమె పనుల పురోగతిని పరిశీలించారు. ఇప్పటి వరకు అయిన పనులు, ఇంకా జరగాల్సిన పనుల గురించి ఆరా తీశారు. సకాలంలో పనులు పూర్తి కావడానికి ఎంత మంది కార్మికులు అవసరమవుతారో సంబంధిత అధికారులను, గుత్తేదార్లను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత కాలంలో పనులు పూర్తి కావాలంటే అదనపు సిబ్బంది అవసరమని గుర్తించిన ఆమె సంబంధిత స్కిల్డ్, అన్ స్కిల్డ్ కార్మికులను సోమవారం నాటికి తీసుకురావాలని గుత్తేదారుకి సూచించారు. మెయిన్ గేటు, ప్రహరీ, స్టేట్యూ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. జూలై నాటికి తరగతులు ప్రారంభమవుతాయి కావున విద్యార్థులు రాకపోకలు సాగించేందుకు, ఇతర కార్యకలాపాల నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

కళాశాల ప్రాంగణంలోని అప్రోచ్ రోడ్లు, డ్రెయినేజీ కాలువల పనులు, తాగునీటి వసతికి సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేయాలని చెప్పారు. విద్యుత్ సంబంధిత ఏర్పాట్లను త్వరితగతిన చేయాలని, ఇంటర్ నెట్ కేబుల్, వాటర్ బాడీ పనులను వీలైనంత త్వరగా ముగించాలని సూచించారు. కళాశాల సందర్శనలో భాగంగా ఆమె పనులు జరుగుతున్న తీరును స్వయంగా పరిశీలించారు. లైబ్రరీ, డైనింగ్ హాలు, లెక్చరర్స్ హాళ్లు, తరగతి గదులు, అనాటమీ హాలు, కంప్యూటర్ ల్యాబ్, మీడియా రూంలను సందర్శించారు. అనంతరం ఆమె విద్యార్థుల వసతి గృహాలను సందర్శించి పెండింగ్ పనులను త్వరితగిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో ఏపీఎంఎస్ఐడీసీ ఎస్.ఈ. అంకమ్మ చౌదరి వైద్య కళాశాల మ్యాప్‌ను చూపిస్తూ సంబంధిత పనుల తాలూక పురోగతిని వివరించారు. పనులకు సంబంధించిన పురోగతి నివేదికలను, కార్మికుల తాజా సంఖ్యను తెలుపుతూ నివేదికలను ఏ రోజుకారోజు తప్పకుండా తనకు నివేదించాలని కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్ ఈ సందర్భంగా ఆదేశించారు.

పర్యటనలో ఆమెతో పాటు ఏపీఎంఎస్ఐడీసీ ఎస్.ఈ. అంకమ్మ చౌదరి, ఈఈ బి.ఎస్. ప్రసాద్, డీఈ కుమార్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. పద్మలీల, ఇతర అధికారులు, గుత్తేదారు సంస్థ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# డిప్యూటీ మేయర్ 1గా ముచ్చు లయ ఎన్నిక



**విజయనగరం:** నగర డిప్యూటీ మేయర్ 1 గా ముచ్చు లయా యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఎన్నికల అధికారి మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ నిర్వహణలో ఎన్నిక జరిగింది. డిప్యూటీ మేయర్ 1 గా వ్యవహరించిన ఇసరపు రేవతి దేవి రాజీనామాతో ఎన్నిక అనివార్యమైంది. దీంతో ఈరోజు నిర్వహించిన ఎన్నికలో 1వ డివిజన్ కార్పొరేటర్ ముచ్చు లయాయాదవ్ పేరును 13వ డివిజన్ కార్పొరేటర్ ఇసరపు రేవతి దేవి ప్రతిపాదించారు. 40 వ డివిజన్ కార్పొరేటర్ బోనెల ధనలక్ష్మి బలపరిచారు. సభ్యులందరూ ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో ముచ్చు లయా యాదవ్ డిప్యూటీ మేయర్ 1గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మయూర్ అశోక్ ప్రకటించారు. ధ్రువీకరణ పత్రాన్ని అందించి ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ అనివార్యమైన డిప్యూటీ మేయర్ 1 ఎన్నికకు సంబంధించి వైసీపీ నుండి ఒకే అభ్యర్థిని ప్రతిపాదించడం జరిగిందని, ఇతరులు ఎవరు పోటీలో లేకపోవడంతో ఆమె ఎన్నిక లాంఛనప్రాయం అయిందని ఆయన తెలిపారు. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ నగరపాలక సంస్థగా ఏర్పడిన తర్వాత జరిగిన మొదటిసారి ఎన్నికలో డిప్యూటీ మేయర్ 1గా ముచ్చు నాగలక్ష్మి గతంలో ఎన్నికయ్యారని, ఆమె మరణంతో అదే సామాజిక వర్గానికి చెందిన 13 వ డివిజన్ కార్పొరేటర్ ఇసరపు రేవతి దేవి డిప్యూటీ మేయర్ 1గా ఎన్నికయ్యారని అన్నారు. అయితే ఆమె వ్యక్తిగత కారణాలవల్ల ఈమధ్య పదవికి రాజీనామా చేశారని చెప్పారు. దీంతో విషయాన్ని ఎన్నికల సంఘం దృష్టికి నగరపాలక సంస్థ అధికారులు తీసుకువెళ్ళడంతో ఈ రోజున డిప్యూటీ మేయర్ 1ఎన్నిక నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఎన్నికలో ముచ్చు లయా యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అందరి సమిష్టి కృషితో నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆమె అన్నారు. డిప్యూటీ మేయర్ 1 గా ఎన్నికైన ముచ్చు లయా యాదవ్ మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఆశీస్సులతో డిప్యూటీ మేయర్ 1గా గెలుపొందానని అందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన ఉన్నత విద్యా అవకాశానికి, డిప్యూటీ మేయరు పదవికి సహకరించిన ఆయనకు అభినందనలు తెలిపారు. అందరితో సమాలోచనలు జరిపి నగర అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ ఎన్నికలో సహాయ కమిషనర్ ప్రసాదరావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్, వైసిపి నగర అధ్యక్షులు ఆశపు వేణు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు ఆమెకు అభినందనలు తెలిపి, పుష్పగుచ్ఛాలిచ్చి శాలువులతో సత్కరించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన ఆమె అభిమానులు పుష్పగుచ్ఛాలిచ్చి అభినందనలు తెలిపారు. బాణాసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# గాజువాక అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన గాజువాక పరిశీలకులు కిమిడి రామల్లికలి మాట్లాడుతూ ప్రజల్లోకి మేనిఫెస్టో తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతస్థాయిలో తీసుకువెళ్లాలన్నారు. వార్డుల్లో ఉన్న ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి వైకాపా ప్రభుత్వము యొక్క వైఫల్యాల్ని వివరిస్తూ,అలానే చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మేనిఫెస్టో యొక్క ఉపయోగాలను ప్రజలకు తెలపాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బొండా జగన్, పల్లా శ్రీనివాసరావు,గంధం శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు పుచ్చ విజయ్ కుమార్, రాష్ట్ర నాయకులు చేరుకురి నాగేశ్వరరావు, రాష్ట్ర టి ఎన్ టి సి నాయకులు విల్లా రామ్మోహన్ కుమార్ జిల్లా మహిళా అధ్యక్షురాలు అనంతలక్ష్మి, బీసీ సెల్ పార్లమెంట్ ప్రెసిడెంట్ తమ్మిన విజయకుమార్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుర్రం నూకరాజు గారు, గాజువాక బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిరే శివప్రసాద్, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి పోతుల వెంకటేశ్వరరావు తెలుగు యువత జిల్లా అధ్యక్షులు మొల్లి పెంటిరాజు, గాజువాక తెలుగు యువత ప్రెసిడెంట్ బాలునాయుడు, పార్లమెంట్ కార్యదర్శి గోమాడ వాసు, పార్లమెంట్ కార్యదర్శి సింగురు అనంత , గొలవిల్లి కనక భవాని, ప్రమిల రాణి, పుష్పలత, నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దువ్వాడ మీదుగా వెళ్లిపోతున్నాయ్




వాల్తేరు డివిజన్‌లో విశాఖ రైల్వేస్టేషన్ పెద్దది. ఇక్కడి నుంచి నిత్యం సుమారు వందకుపైగా రైళ్లు రాకపోకలు సాగిస్తుంటాయి. 8 ప్లాట్‌ఫామ్‌లు ఉన్నాయి.. కాని స్టేషన్‌కు ఉన్న ప్రతిబంధకం కారణంగా ఇక్కడికొచ్చిన ప్రతి రైలు తిరిగి వెనక్కి వెళ్లాలి. దీని కోసం ఇంజిన్ మార్చాల్సి రావడంతో 20నిమిషాల వరకు ప్లాట్‌ఫామ్‌పై ఉండాల్సిన పరిస్థితి. ఫలితంగా మరిన్ని రైళ్లు విశాఖ స్టేషన్‌కు వచ్చే అవకాశం లేకుండా పోతోంది.

విశాఖ స్టేషన్‌లోని ఒక్కో ప్లాట్‌ఫామ్ పైన సరాసరి రోజుకు 4గంటల చొప్పున రైళ్లు నిలిచి ఉంటున్నాయని అంచనా.. సాధారణంగా విజయవాడ తదితర పెద్ద స్టేషన్లలో రైళ్లు 5 నుంచి 10 నిమిషాలు ఆగుతాయి. ఈ లెక్కన తీసుకుంటే విశాఖ స్టేషన్‌లో రెట్టింపు సమయం వృథా అవుతోంది. ఈ కారణంగానే పలు రైళ్లను దువ్వాడ మీదుగా నడపాల్సి వస్తోందని రైల్వే అధికారులు చెబుతున్నారు. ఉత్తర సింహాచలం స్టేషన్ మీదుగానే 10 రైళ్లు దువ్వాడ వెళు తున్నాయి. విశాఖ స్టేషన్ నుంచి ఇక్కడికి 11కి.మీ. దూరం కాగా, దువ్వాడ 23కి.మీ. దూరం ఉంటుంది. ఈ దృష్ట్యా నగరవాసులకు ఉత్తర సింహాచలం స్టేషన్ కొంత సౌకర్యంగా ఉంటుంది. అయితే ఇక్కడ సరైన సౌకర్యాలు లేవు. రాత్రుళ్లు స్టేషన్‌లోకి వెళ్లాలంటే సాహసం చేయాల్సిందే. విశాఖ స్టేషన్‌లో రైళ్ల రద్దీ ఎక్కువగా ఉన్న దృష్ట్యా 10 రైళ్లను ఇక్కడ నిలిపితే నగర ప్రయాణికులకు ఉపయుక్తంగా ఉంటుందని డీఆర్‌యూసీసీ(డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ) కోరుతోంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు కళ్లు తెరవాలని కోరుతోంది. దీనిపై రైల్వే అధికారులు మాట్లాడుతూ వాణిజ్య పరంగా ఈ స్టేషన్‌కు వెసులుబాటు లేని కారణంగా అభివృద్ధి సాధ్యం కాదన్నారు. అందుకే ప్రతిపాదన చేయలేదన్నారు. కార్యకలాపాల సౌలభ్యం కోసం కొన్ని రైళ్లకు హాల్ట్ కల్పిస్తున్నట్లు చెప్పారు.

**చెట్ల కొమ్మలు పడి నిలిచిన పలు రైళ్లు**

దువ్వాడ కాపు జగ్గరాజుపేట గేటు సమీపంలో రైల్వే విద్యుత్ తీగలపై పలుచోట్ల చెట్లు కొమ్మలు పడటంతో పలు రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బుధవారం సాయంత్రం వీచిన భారీ గాలులకు దువ్వాడ-రాజమహేంద్రవరం ప్రధాన మార్గంతో పాటు దువ్వాడ స్టీల్‌ప్లాంట్లకు వెళ్లే రైలు మార్గంలో కొమ్మలు పడినట్లు గుర్తించిన సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకొని తొలగించేందుకు చర్యలు చేపట్టారు. దీంతో విశాఖ నుంచి బయలుదేరి వెళ్లాల్సిన విశాఖ-సికింద్రాబాద్ గరీబ్‌రథ్, భువనేశ్వర్-ఎస్ఎంవీటీ బెంగళూరు - హంసఫర్, విశాఖ-నాందేడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిచిపోయాయి. మరికొన్ని రైళ్లు గోపాలపట్నం, మర్రిపాలెం స్టేషన్ సమీపంలో నిలిపివేశారు. ముందుగా ప్రధాన మార్గంలో విద్యుత్ తీగలను సరి చేయడంతో ఒక్కొక్కటిగా బయలుదేరి వెళ్లాయి.

ఏయే రైళ్లు వెళుతున్నాయంటే..

టాటా-ఈఆర్ఎస్ రైలు(ఆదివారం రాత్రి 8.45 గంటలకు)
ఎస్‌బీపీ-సీబీఈ (ప్రత్యేక రైలు) (బుధవారం రాత్రి 8.45 )
హావ్‌డా-ఎస్ఎస్‌పీఎన్ (గురువారం తెల్లవారుజామున 4.45)
బీబీఎస్-తిరుపతి (శనివారం రాత్రి 7.37)
తిరుపతి-బీబీఎస్ (సోమవారం ఉదయం 9.30గంటలకు)
ఈఆర్ఎస్-టాటా (సోమవారం మధ్యాహ్నం 12.08)
సీబీఈ-బీజేయూ (బుధవారం రాత్రి 10.40)
ఈఆర్ఎస్-టాటా (గురువారం మధ్యాహ్నం 12.08)
ఎస్ఎస్‌పీఎన్-హావ్‌డా(శుక్రవారం రాత్రి 11గంటలకు)
సీబీఈ-ఎస్‌బీపీ (శనివారం మధ్యాహ్నం 12.08)

# అంగన్ వాడి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

**విజయనగరం:** జిల్లాలో ఖాళీగా ఉన్న 6 అంగన్ వాడి కార్యకర్తలు, 8 హెల్పర్‌లు, 4 మినీ అంగన్ వాడి కార్యకర్తల పోస్టుల భర్తీ కోసం ఆసక్తిగల అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా స్త్రీశిశు సంక్షేమ, మహిళ సాధికారిత అధికారి శాంతకుమారి తెలిపారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాతిపదికన ఈ పోస్టుల భర్తీ వుంటుందని తెలిపారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసే అభ్యర్థులు ఆ గ్రామ వివాహిత అయి ఉండాలనీ, 1 జూలై 2022 నాటికి 21-35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణలై ఉండాలని స్పష్టం చేశారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం సంబంధిత కేటగిరీకి చెందిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వికలాంగులు దరఖాస్తు చేసుకున్నట్లయితే అతితక్కువ స్థాయి వైకల్యం కలిగి అంగన్ వాడి కేంద్రాల్లో ప్రీ స్కూల్ అమలు జరపగలిగిన వారిని మాత్రమే పరిశీలించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు పూర్తి వివరాలతో దరఖాస్తు చేయాలన్నారు. దరఖాస్తుతో పాటు వారి కులం, విద్యార్హత, వయస్సు, నివాస తదితర ధ్రువ పత్రాల నకళ్లను గెజిటెడ్ అధికారిచే అటేస్టేషన్ చేయించి జతపరచాలన్నారు. పూర్తి వివరాలకు సంబంధిత ఐ.సి.డి.ఎస్. పి.ఓ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

ఆసక్తిగల అభ్యర్థులు జూన్ 22వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా తమ దరఖాస్తులను సంబంధిత ఐ.సి.డి.ఎస్. పి.ఓ. కార్యాలయంలో నేరుగా లేదా పోస్టు ద్వారా అందజేయాలని కోరారు. గడువు తర్వాత అందిన దరఖాస్తులు తిరస్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు.

అంగన్ వాడి కార్యకర్తల పోస్టులు పూసపాటిరేగ మండలం గొల్లపెట పెరాపురం, వంగర మండలం అరసాడ-3, గుర్ల మండలం గొర్లేపేట, విజయనగరం రూరల్ మండలం మరిశర్ల-2(సుంకరిపేట), నెల్లిమర్ల మండలం కొండవెలగాడ -1, జామి మండలం చింతాడ-2 లో ఖాళీలు ఉన్నాయనీ తెలిపారు.

ఎస్.కోట మండలం కురిడి, డెంకాడ మండలం గురివిపేట, నెల్లిమర్ల మండలం వల్లాపురం, వంగర మండలం మడ్డువలస ల్లో మినీ అంగన్ వాడి పోస్టులు ఖాళీలు వున్నట్టు పేర్కొన్నారు

నెల్లిమర్ల మండలం జగ్గరాజు పేట, కొండ వెలగాడ-4, గరివిడి మండలం కుమరాం-1, మెరక ముడిదాం మండలం బొడందర వలస, చీపురుపల్లి మండలం మోదుగులపేట, విజయనగరం మండలం గుంకలాం-2, వి.టి. అగ్రహారం -3, డెంకాడ మండలం ఓమ్మిదొడ్డి అంగాన్ వాడి ల్లో హెల్పర్ పోస్టులు ఖాళీలు వున్నట్టు పేర్కొన్నారు

# గాలులకు కదిలిన గూడ్స్ బోగీలు.. ఆరుగురి మృతి

## ఒడిశాలో మరో ప్రమాదం



**కటక్:** ఒడిశాలో మరో రైలు ప్రమాదం జరిగింది. జాజ్‌పూర్‌లో సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. జాజ్‌పూర్ రైల్వేస్టేషన్లో మరమ్మతు పనులు చేస్తున్న ఏడుగురు కార్మికులు వర్షం నుంచి రక్షణ కోసమని సేఫ్టీలైన్‌లో కొంతకాలంగా నిలిపి ఉంచిన ఇంజిన్ లేని గూడ్స్ బోగీల కిందకు చేరారు. గాలుల తీవ్రతకు ఇవి ముందుకు కదల డంతో వాటి కింద ఉన్నవారు బయటకు రాలేక చక్రాల కింద నలిగిపోయారు. గమనించిన స్థానిక యువకులు వారిని బయటికి తీశారు. ఘటనాస్థలంలో ఆరుగురు మృతి చెందగా, ఒకరు తీవ్రం గా గాయపడ్డారు. గాయపడ్డ వ్యక్తిని ఎస్సీబీ వైద్య కళాశాల ఆసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి ఆందోళన కరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

# జాతీయ హాకీ పోటీలకు నక్కపల్లి హాకీ క్రీడాకారులు



నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): నక్కపల్లి బియస్ హాకీ క్రీడాకారులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 66వ నేషనల్ స్కూల్ గేమ్స్ 2022-23 సంవత్సరం గాను గత సంవత్సరం డిసెంబర్ 30 నుండి జనవరి 1వరకు నక్కపల్లి లో జరిగిన రాష్ట్ర స్థాయి హాకీ పోటిలలో పి.రోహిత్, కే.అనురాధ, బి.అభిషేక్, మణికంఠ మంచి ప్రతిభ కనబర్చడంతో జాతీయ పోటీలు కు అర్హత పొందారని, వీరు ఈ నెల 8 నుండి 12 వరకు మధ్యప్రదేశ్ గ్వాలియర్‌లో జరగబోయే జాతీయ స్థాయి హాకీ పోటీలలో పాల్గొంటారని బియస్ హాకీ క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు అధ్యక్షులు చిన్న అప్పారావు,కార్యదర్శి కొల్నాటి తాతాజీ తెలిపారు. వీరికి కోచ్ రాంబాబు, కే నానాజీ, రామచంద్ర రావు, ప్రసాద్, కే సతీష్, రంజిత్ గ్రామ పెద్దలు, క్రీడాకారుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

# కేరళలో ఇంటర్నెట్ ఇక ప్రాథమిక హక్కు

అక్షరాస్యతలో అందరికంటే ముందున్న కేరళ డిజిటల్ రంగంలోనూ ముందడుగు వేసింది. ఇంటర్నెట్‌ను ప్రాథమిక హక్కుగా ప్రకటించి, అమలు చేసిన తొలి రాష్ట్రంగా ఆవిర్భవించింది. ప్రజల మధ్య డిజిటల్ అంతరాన్ని తగ్గించే దిశగా తమ ప్రభుత్వం తొలి విడతలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కేరళ ఫైబర్ ఆప్టికల్ నెట్‌వర్క్‌ను (కేఎఫ్ఓఎన్) పినరయి విజయన్ ప్రభుత్వం తాజాగా ఆరంభించింది. దేశంలోని ఏకైక వామపక్ష ప్రభుత్వం దీనిని తమ ప్రత్యామ్నాయ అభివృద్ధి మోడల్‌గా అభివర్ణిస్తోంది.

కేఎఫ్ఓఎన్ ద్వారా రాష్ట్రంలోని అన్ని ఇళ్లకు, ప్రభుత్వ కార్యాలయాలకు హైస్పీడ్ ఇంటర్నెట్ అందుబాటులోకి వస్తుంది. అంతేగాకుండా కేఎఫ్ఓఎన్ సాయంతో రాష్ట్రంలో ఇ-పాలనను పెంచాలని, విజ్ఞానాధారిత ఆర్థిక వ్యవస్థగా (నాలెడ్జ్ బేస్డ్ ఎకానమీ) మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది.

కేఎఫ్ఓఎన్ 30వేల కిలోమీటర్ల పొడవున విస్తరించే ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్. కేబుల్ ఆపరేటర్లతోపాటు ఇతర సర్వీస్ ప్రొవైడర్లకూ ఈ వ్యవస్థను అందుబాటులో ఉంచుతారు. కేఎఫ్ఓఎన్ ద్వారా ప్రభుత్వ కార్యాలయాలకు ఇంటర్నెట్ అందిస్తారు. వ్యక్తిగత కనెక్షన్లను స్థానిక ప్రైవేటు, సర్వీసు ప్రొవైడర్లు, కేబుల్ ఆపరేటర్ల ద్వారా తీసుకోవాల్సి ఉంటుంది.

**తొలి విడతలో...**

30వేల ప్రభుత్వ కార్యాలయాలకు, 20 లక్షల నిరుపేద కుటుంబాలకు ఉచితంగా హైస్పీడ్ ఇంటర్నెట్‌ను అందివ్వాలని ఈ ప్రాజెక్టులో లక్ష్యంగా పెట్టుకున్నారు. తొలి విడతలో మొత్తం 140 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 100 చొప్పున బీపీఎల్ కుటుంబాలను ఎంపిక చేసి కనెక్షన్ ఇస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని సుమారు 18వేల ప్రభుత్వ కార్యాలయాలను, 2వేలకుపైగా ఇళ్లను ఈ వ్యవస్థతో అనుసంధానించారు. 9వేల ఇళ్లకు ఇంటర్నెట్ కనెక్షన్ ఇచ్చేలా కేబుల్ నెట్‌వర్క్ వేశారు. ప్రస్తుతం 10 ఎంబీపీఎస్ నుంచి 10 జీబీపీఎస్ దాకా స్పీడ్ ఉన్న ఈ వ్యవస్థను మొబైల్ టవర్లతో అనుసంధానిస్తే 4జీ, 5జీ స్పీడ్‌ను అందుకుంటుందని చెబుతున్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉండే కుటుంబాలకు ప్రభుత్వం ఉచితంగా నెట్‌ను అందిస్తుంది. మిగిలిన వారికి రాయితీ ధరలకు ఇస్తారు.

**వామపక్ష నమూనాగా..**

కేరళ రాష్ట్ర విద్యుత్ బోర్డు (కేఎస్ఈబీ), కేరళ ఐటీ మౌలిక సదుపాయాల మండలి సంయుక్త ప్రాజెక్టు ఈ కేఎఫ్ఓఎన్. సుమారు రూ.1,611 కోట్ల వ్యయంతో దీన్ని చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ఈ ప్రాజెక్టు అమలు బాధ్యత తీసుకుంది. 2017లో ఈ ప్రాజెక్టును ప్రకటించి 2019లో పని మొదలెట్టారు. ప్రైవేటు ఆపరేటర్ల ఆధిపత్యం సాగుతున్న టెలికాం రంగంలో ప్రభుత్వ రంగ సంస్థ సమర్థంగా నిలుస్తుందని కేఎఫ్ఓఎన్ ద్వారా నిరూపించాలన్నది కేరళ సీపీఎం ప్రభుత్వ లక్ష్యంగా చెబుతున్నారు. పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ స్పీడ్ తక్కువగా ఉంటోంది. ఇదో రకమైన సామాజిక సాంకేతిక అంతరం, వివక్ష! గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య ఈ డిజిటల్ అంతరాన్ని తగ్గించి ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే స్పీడు ఇంటర్నెట్‌ను అందించాలన్నది కేరళ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం. అన్ని ప్రాంతాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో ఇంటర్నెట్ స్పీడ్ పెరిగితే పాలన, పౌర సేవలు, బోధన మెరుగుపడతాయి. ఇ-పాలన పెంచటం ద్వారా అవినీతిని తగ్గించటానికి వీలవుతుంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలోనూ ఈ ప్రాజెక్టు భారీ మార్పులకు దోహదపడుతుందని కేరళ ప్రభుత్వ భావిస్తోంది. ప్రపంచంలో ఫిన్లాండ్, ఎస్తోనియా, ఫ్రాన్స్, స్పెయిన్, గ్రీస్, కోస్టారికాలాంటి కొన్ని దేశాలు మాత్రమే ఇంటర్నెట్‌ను ప్రాథమిక జీవన హక్కుగా ప్రకటించాయి.

# కోర్టు ఆవరణలోనే గ్యాంగ్‌స్టర్ హత్య



**లఖ్‌నవూ:** ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవూలో దారుణ ఘటన చోటుచేసుకుంది. కోర్టు ఆవరణలో పట్టపగలు అందరూ చూస్తుండగానే గ్యాంగ్‌స్టర్ సంజీవ్ జీవా దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తు తెలియని వ్యక్తులు న్యాయవాదుల దుస్తుల్లో వచ్చి అతడిపై కాల్పులు జరిపినట్టు పోలీసులు తెలిపారు. లఖ్‌నవూ సివిల్ కోర్టు గది బయట జరిగిన ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది.

పశ్చిమ యూపీలో క్రిమినల్ గ్యాంగ్‌ను నడుపుతోన్న గ్యాంగ్‌స్టర్ సంజీవ్ జీవా నేలపై పడి ఉన్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. మరోవైపు, ఈ ఘటనలో పోలీస్ కానిస్టేబుల్‌తో పాటు ఓ బాలిక గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం సివిల్ ఆస్పత్రికి తరలించారు. జీవాపై అనేక క్రిమినల్ కేసులు ఉండటంతో ఓ క్రిమినల్ కేసులో కోర్టులో హాజరుపరిచేందుకు తీసుకొచ్చిన సమంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అతడిపై కాల్పులు జరిపిన తర్వాత దుండగులు అక్కడినుంచి తప్పించుకొని పారిపోయారు. ఈ ఘటనతో కోర్టు ఆవరణలో భారీ సంఖ్యలో పోలీసులను మోహరించారు.

పశ్చిమ యూపీలో కరుడుగట్టిన గ్యాంగ్‌స్టర్ అయిన సంజీవ్ జీవా వివాదాస్పద నేత ముఖ్తార్ అన్సారీకి అత్యంత సన్నిహితుడు. భాజపా ఎమ్మెల్యే బ్రహ్మదత్ ద్వివేది హత్య కేసులో అన్సారీ నిందితుడిగా ఉండగా సహ నిందితుడిగా జీవాపై కేసు నమోదైంది. ఇదిలా ఉండగా గ్యాంగ్‌స్టర్ అతిక్ అహ్మద్ పోలీస్ కస్టడీలో హత్యకు గురైన రెండు నెలల్లోనే మరో గ్యాంగ్‌స్టర్ హత్యకు గురికావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**దోషుల్ని వదలం : డిప్యూటీ సీఎం**

ఈ ఘటనపై తనకు సమాచారం లేదని యూపీ డిప్యూటీ సీఎం కేశవప్రసాద్ మౌర్య అన్నారు. కానీ, ఈ హత్యకు పాల్పడింది ఎవరైనా వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని చెప్పారు. దోషుల్ని వదిలి పెట్టబోమన్నారు.

**ఇది ప్రజాస్వామ్యమేనా?: అఖిలేశ్**

లఖ్‌నవూ సివిల్ కోర్టు ఆవరణలో కాల్పుల ఘటనపై సమాజ్‌వాదీ పార్టీ చీఫ్, మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ స్పందించారు. యూపీలో శాంతి భద్రతల పరిస్థితిని లేవనెత్తారు. ఇది ప్రజాస్వామ్యమేనా? ఎవరిని చంపుతున్నారనే విషయం కన్నా భద్రత అధికంగా ఉన్న చోటే హత్యలు జరుగుతుండటంపై ఆయన ఆందోళన వ్యక్తంచేశారు.

# నైరుతి రుతుపవనాలు వచ్చేశాయ్



అన్నదాతలకు వాతావరణ శాఖ చల్లని కబురు వినిపించింది. ఎట్టకేలకు నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించాయి. గురువారం ఇవి కేరళ తీరాన్ని తాకినట్లు ఐఎండీ అధికారికంగా ప్రకటించింది. వాతావరణ శాఖ అంచనా వేసిన దానికంటే ఏడు రోజులు ఆలస్యంగా రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించాయి.

ప్రస్తుతం లక్షద్వీప్, కేరళ ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాలు విస్తరించినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. రుతుపవనాల ఆగమన ప్రభావంతో కేరళలో గత 24 గంటల నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నట్లు తెలిపింది. రానున్న 48 గంటల్లో ఇవి కేరళలోని మిగతా ప్రాంతాలతో పాటు కర్ణాటక, తమిళనాడు మీదుగా కదిలేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు పేర్కొంది. గంటకు 19 నాట్‌ల వేగంతో పశ్చిమ గాలులు వీస్తున్నట్లు ఐఎండీ తెలిపింది. అయితే తొలి వారంలో మోస్తరు వర్షాలు పడే అవకాశమున్నట్లు వెల్లడించింది.

సాధారణంగా జూన్ 1వ తేదీనే నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకాల్సి ఉండగా.. వాతావరణ మార్పులు, తుపాను కదలికల కారణంగా వారం ఆలస్యంగా దేశంలోకి ప్రవేశించాయి. గతేడాది మే 29న రాగా 2021లో జూన్ 3న, 2020లో జూన్ 1న తీరాన్ని తాకాయి. ఇక, ఈసారి సముద్రంపై ఎల్‌నినో ప్రభావం కనిపిస్తున్నా ఈ సీజన్‌లో దేశంలో సాధారణ వర్షపాతమే నమోదవుతుందని వాతావరణ శాఖ ఏప్రిల్‌లో ప్రకటించిన విషయం తెలిసిందే. మన దేశంలో 52% నికర సాగు భూమికి ఇప్పటికీ వర్షపాతమే ప్రధాన ఆధారం. దేశ మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈ సాగు భూమి నుంచి ఏకంగా 40% దిగుబడి వస్తుంది. అందుకే భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి.

# రైతాంగానికి, వినియోగదారులకు షాక్ ఇస్తున్న విద్యుత్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగన్ ప్రభుత్వం నవరత్నాల కోసం ప్రజలు నెత్తిన తొమ్మిది సార్లు కరెంటు చార్జీలు వివిధ పేర్లతో వేసివేల కోట్లు రూపాయలు వసూలు చేస్తున్నారని నిన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో స్మార్ట్ మీటర్లు కొనుగోలు రాష్ట్ర ప్రభుత్వం 17 వేల కోట్లు కుంభకోణానికి తెర లేపిందని, ఇతర రాష్ట్రాల్లో కంటే అత్యధిక రేటుకు స్మార్ట్ మీటర్లు కొనుగోలుకు టెండర్లు వేశారని, రైతాంగానికి మరోసారి షాక్ ఇస్తున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు విమర్శించారు ప్రతి నెల కరెంటు బిల్లులో ఎనర్జీ చార్జీలు, ఫిక్స్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, ఎలక్ట్రికల్ డ్యూటీ, సర్ చార్జీ, ట్రూ అఫ్ చార్జీ,ఎఫ్ పీ సీ ఏ చార్జీలు, ప్రతి కస్టమర్ బిల్లులో వేసి వినియోగదారులను పీడించుకు తింటున్నారని, విద్యుత్ అధికారులను సంప్రదిస్తే రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ( ఏపీఈఆర్సి) ఆదేశాల మేరకే ట్రూ ఆఫ్ చార్జీలు వసూలు చేస్తున్నామని వెల్లడిస్తున్నారని నాగ జగదీష్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ఇంధన నియంత్ర మండళ్ల అనుసరిస్తున్న మార్గదర్శకాల మేరకే నెలవారి సర్దుబాటు ను వసూలు చేస్తున్నామని డిస్క%శీ%లు చెబుతున్నాయని , ఇక స్మార్ట్ మీటర్లు కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం 17వేల కోట్లు కుంభకోణానికి తెర లేపారని ఇతర రాష్ట్రాల్లో కంటే అత్యధిక రేటుకు స్మార్ట్ మీటర్ల కొనుగోలుకు టెండర్లు వేసారని, ఒక స్మార్ట్ మీటర్ రేటు 7000 రూపాయలు ఉంటే ఇక్కడ 36 వేల రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని, ఈ భారం కరెంట్ బిల్లులో వేసి వసూలు చేసుకోవడానికి సిద్ధపడుతున్నారని డబ్బు కట్టేది ప్రజలు మింగేది వైసిపి నేతలని నాగ జగదీష్ విమర్శించారు. పొలాల్లో వ్యవసాయ బావు లకు వాడుతున్న మోటార్లకు కూడా స్మార్ట్ మీటర్ పెడుతున్నారని, మోటార్ల రేటు కన్నా మీటర్ ధర రెట్టింపు ఉందని అన్నారు. ఇళ్లకు స్మార్ట్ మీటర్ టెండర్ ఆదానికి కంపెనీకి, స్మార్ట్ మీటర్ టెండర్ కడప ఎంపీ అవినాష్ రెడ్డి బినామీ కంపెనీ షిరిడి సాయి ఎలక్ట్రికల్ కు ఇచ్చారని, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలపై పన్నులు భారాన్ని మోపారుని అన్నారు. కార్యక్రమంలో దాడి ముసలి నాయుడు రాష్ట్ర తెలుగు రైతు ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్ల వరహా నర్సింగరావు , జిల్లా తెలుగు రైతు కార్యదర్శి సాలాపు నాయుడు కర్రి మల్లేశ్వరరావు విల్లూరి రమణబాబు బోడి వెంకట్రావు సత్యనారాయణ ఎలమంచిలి బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

# 9వ వార్డులో ఘనంగా కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 9 వ వార్డు విశాలాక్షినగర్ లో శ్రీ విశాలాక్షి సమేత కాశీవిశ్వేశ్వర్ స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవం లో భాగంగా ముఖ్య అతిధిలుగా తూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు , 9వ వార్డు ఇంచార్జీ బుడుమూరి గోవింద్ ,విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి పోలరావు ఆహ్వానం మేరకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విశాలాక్షి నగర్ రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి విశాఖ తూర్పు నియోజవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ని, 9వ వార్డు ఇంచార్జీ బుడుమూరి గోవింద్ ని,విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి పోలరావు ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు అధ్యక్షులు రాంబాబు, తూర్పు ఐటీడీపీ ఇంచార్జీ బాదరు బాలరాజు,నల్లా ఈశ్వరరావు, చిన్నారావు, పకీర్, రెడ్డి, రాజా, శ్రీను, అప్పారావు, నూకరాజు విశాలాక్షి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి అందరూ సహకరించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గంగవరం పోర్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. మల్లికార్జున కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా ప్రతినిధులు, గంగవరం పోర్టు కార్మికులు, కార్మిక సంఘాలు, పోర్టు యాజమాన్యంతో జరిగిన చర్చలు విజయవంతం అయ్యాయి.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఏ. మల్లికార్జున మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి, చర్చలు విజయవంతం అయ్యేందుకు అందరూ సహకరించాలని కోరారు. కార్మికులు, కార్మిక సంఘాలు లేవనెత్తిన అంశాలపై పోర్టు యాజమాన్య ప్రతినిధుల నుండి వివరణ తీసుకున్నారు. కార్మికుల సమస్యలపై యాజమాన్య ప్రతినిధులు ఇచ్చిన వివరణ ప్రకారం కార్మికులు అందరూ శాశ్వత ఉద్యోగులేనని, గంగవరం పోర్టు లిమిటెడ్ మరియు గంగవరం పోర్ట్ సర్వీసెస్ ఉద్యోగులను ఒకే విధంగా పరిగణిస్తామని తెలిపారు. కార్మికులకు అందిస్తున్న ప్రత్యేక అలవెన్సు రెట్టింపు చేయాలని, కార్మికుల విద్యార్హతలను పరిగణనలోనికి తీసుకొని సాంకేతిక విద్యార్హతలు గల కార్మికులకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించి వారికి అదనంగా రెండు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని పోర్టు యాజమాన్యానికి కలెక్టర్ తెలిపారు.

తొలగించిన కార్మికులను వారి నుండి వివరణ తీసుకొని తిరిగి నియామకం చేయాలన్నారు. బేసిక్ పే పెంపు అంశం ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయమని దాని గూర్చి ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు తెలిపారు. కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయం అందించుటకు ఈఎస్ఐ ఆసుపత్రుల్లోనే కాకుండా, ఇతర ఆసుపత్రుల్లో కూడా చికిత్స అందించుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా పోర్టు యాజమాన్యానికి తెలిపారు. పోర్టు యాజమాన్యం సామాజిక బాధ్యతగా పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచుటకు కృషి చేయాలన్నారు. ఉద్యోగుల రిటైర్మెంట్ అనంతరం వచ్చే గ్రాట్యూటి వీలైనంత ఎక్కువ అందించేందుకు గల అవకాశాలను పరిశీలించాలన్నారు. కార్మికుల యూనియన్ బిల్డింగు పోర్టు ఆవరణ బయట నిర్మించుకొనుటకు నిధులు అందజేస్తామన్నారు. కార్మికులకు రుణాలు మంజూరు విషయమై బ్యాంకులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. పోర్ట్ యాజమాన్యం కార్మిక సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీలపై తీసుకున్న చర్యలను వారం రోజుల్లో నివేదిక సమర్పించాలన్నారు. కార్మికులకు సమస్యలు ఉంటే నేరుగా కలెక్టరుకు తెలియజేయవచ్చునని, పోర్టు సాధారణ కార్యకలాపాలకు కార్మికులు అంతరాయం కలిగించకూడదని, యాజమాన్యంతో చర్చించి మెరుగైన ఫలితాలను పొందాలని తెలిపారు.

గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ గంగవరం పోర్టు లిమిటెడ్ మరియు గంగవరం పోర్టు సర్వీసెస్ ఉద్యోగులను ఒకే విధంగా పరిగనించాలన్నారు.

కార్మికుల తరపున నొల్లి తాతారావు, మాత అప్పారావు మాట్లాడుతూ కనీస వేతనం అమలు, బేసిక్ పే పెంపు, జిపిఎస్, గ్రాట్యూటీ, డస్ట్ అలవెన్స్, కార్మికుల పిల్లలకు ఉచిత విద్య, కార్మికులకు వైద్య సదుపాయం తదితర 11 అంశాల సమస్యలను తెలుపగా, కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ కార్మికులపై కక్ష సాధింపు చర్యలు నిలుపుదల చేయాలని, పునరావాస ప్యాకేజీ లో నియమితులైన ఉద్యోగులు శాశ్వతమా, తాత్కాలికమా వివరణ కావాలని, గంగవరం పోర్టు లిమిటెడ్ మరియు గంగవరం పోర్టు సర్వీసెస్ సంస్థల ఉద్యోగులను ఒకే విధంగా పరిగణించాలని కోరగా ఆయా అంశాలపై చర్చలు జరిపారు.

ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.జె. రావు , సీనియర్ అడ్వైసర్ సాంబశివరావు , సిఈఓ బి.జి గాంధీ, మాజి శాసనసభ్యులు పల్లా శ్రీనివాస రావు ,ఆర్డిఓ హుస్సేన్ సాహెబ్ ,జనరల్ మేనేజర్ డిఐసి సిహెచ్ గణపతి , లేబర్ డిప్యూటీ కమిషనర్ సునీత, డిసిపి ఆనంద్ రెడ్డి , ప్రజా ప్రతినిధులు, కార్మిక సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 10న 'నరాల వ్యాధుల నివారణ- చికిత్స' పై సదస్సు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి శ్రీ గౌరీ గ్రంథాలయం 80 వార్షికోత్సవం సందర్భంగా 'నరాల వ్యాధుల నివారణ-చికిత్స అంశంపై శ్రీ గౌరీ గ్రంథాలయంలో ఈ నెల 10వ తేదీ శనివారం సాయంత్రం 4 గంటలకు సదస్సు జరుగుతుందని శ్రీ గౌరీ గ్రంథాలయ కార్యదర్శి కాంద్రేగుల వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిధిగా అంతర్జాతీయ న్యూరో సర్జరీ నిపుణులు, ఆసియా ఖండంలోనే ప్రసిద్ధి చెందిన బెంగుళూరులోని కేంద్ర ప్రభుత్వ నిమ్‌హేన్స్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సస్) ఆసుపత్రి న్యూరోసర్జరీ విభాగం పూర్వపు ప్రధాన అధిపతి డాక్టర్ ఎం.భాస్కరరావు హాజరవుతారు. నరాల వ్యాధుల నివారణ-చికిత్స, మందుల ద్వారా తగ్గని ఫిట్స్ వ్యాధి సర్జరీ, మతిమరుపు, బ్రెయిన్ టూమర్ (మెదడులో కణితులు), పక్షవాతం ఇంకా మెదడుకు సంబంధించిన వ్యాధులు, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి సదస్సులో చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సదస్సుకు యువతీయువకులు, విద్యార్థులు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులంతా హాజరు కావాలని ఆయన ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి పరీక్షలు




**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని రాజీవ్ గాంధీ మున్సిపల్ హైస్కూలు ఆవరణలో కాకినాడ బ్లూ రే హాస్పిటల్ కు చెందిన ఆర్థో సర్జన్ వైద్యులు డాక్టర్ నల్లమిల్లి కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరం లో రోగులకు వివిధ వైద్యపరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కీళ్ళవాతం, సయాటిక,కీళ్ళ సమస్యలు తదితర వాటికి డాక్టర్ కృష్ణా రెడ్డి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

## ఆర్కిటిక్ లో జీవ వనరులు మరియు చేపల పెంపకంపై సదస్సు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 2021-2023 సంవత్సరానికి ఆర్కిటిక్ కౌన్సిల్లో రష్యా అధ్యక్షునిగా ఉన్న సమయంలో నిర్వహించే కార్యక్రమాల ప్రణాళికలో భాగంగా మే 11-12 తేదీల్లో ఆర్కిటిక్‌లో బయోరిసోర్సెస్ అండ్ ఫిషరీస్ కాన్ఫరెన్స్ ఆర్కాంగెల్స్క్‌లో జరిగింది. ఆర్కిటిక్‌లో పనిచేయడం మరియు జీవ వనరులను పరిరక్షించడం, మత్స్య పరిశ్రమ అభివృద్ధి మరియు సముద్రంలో సాంప్రదాయ చేపల వేట పద్ధతుల నియంత్రణ యొక్క వివిధ అంశాలను పాల్గొనేవారు చర్చించారు.

ఆర్కిటిక్ జోన్లో ప్రధాన మౌలిక సదుపాయాలు, పెట్టుబడి ప్రాజెక్టులను అమలు చేసేటప్పుడు, సముద్ర వనరుల బాధ్యతాయుతమైన, సుస్థిర నిర్వహణ సూత్రాలకు కట్టుబడి ఉండటం చాలా ముఖ్యం అని రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ రాయబారి నికోలాయ్ కోర్చునోవ్ అన్నారు. సాంప్రదాయక ప్రధాన ఆర్థిక కార్యకలాపాలలో నిమగ్నమైనందున, ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు మరియు అన్నింటికీ మించి స్థానికులకు చేపల పెంపకం చాలా ముఖ్యమైనది.

జీవ వనరుల పరిరక్షణ, నిర్వహణతో పాటు ఆర్కిటిక్ పర్యావరణ వ్యవస్థను పర్యవేక్షించడం ప్రధాన లక్ష్యం. ఆర్కిటిక్ అనేక రకాల సవాళ్లను ఎదుర్కొంటోంది, వీటిలో ఒకటి వాతావరణం మరియు పర్యావరణ ఎజెండాకు సంబంధించినది. ఈ ప్రాంతంలో సహజ ప్రక్రియలో అనియంత్రిత మానవ జోక్యం ఆర్కిటిక్ ప్రాంతంలోని మొత్తం పర్యావరణ వ్యవస్థపై చాలా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.

సదస్సులో ప్రధాన ఘట్టాలు 'అక్వాటిక్ బయోలాజికల్ రిసోర్సెస్'. 'ఫిషరీస్ అండ్ స్టాక్ కన్జర్వేషన్ ఇన్ ది ఆర్కిటిక్' అనే అంశంపై ప్లీనరీ సెషన్ జరిగింది. ఉత్తర అక్షాంశాల్లో మత్స్య పరిశ్రమ ప్రస్తుత స్థితి, వాతావరణ మార్పుల కారణంగా మత్స్య రంగంలో సృష్టించిన కొత్త అవకాశాలు, శాస్త్రీయ డేటా ఆధారంగా ఈ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించడంపై చర్చించారు.

తాము ఇటీవల చాలా శాస్త్రీయ పరిశోధనలు చేశామని, తమ శాస్త్రీయ నౌక రెండుసార్లు ట్రాన్స్-ఆర్కిటిక్ను దాటిందని, నిపుణులు మొత్తం ఆర్కిటిక్ ప్రాంతంలో చేపల నిల్వను అధ్యయనం చేశారని ఫెడరల్ ఏజెన్సీ ఫర్ ఫిషరీస్ డైరెక్టర్ ఇలియా శాస్టాకోవ్ చెప్పారు. వాతావరణ మార్పులు జరుగుతున్నాయి మరియు లాపటెవ్ సముద్రం మరియు ఇతర ఆర్కిటిక్ సముద్రాలతో సహా నిల్వల పంపిణీలో మార్పులను గమనించడం చాలా ముఖ్యం. మేము సేకరించిన డేటా శాస్త్రీయ కోణంలో ఆర్కిటిక్ లో ఏమి జరగబోతోందో మరింత ఖచ్చితమైన అంచనా వేయడానికి మాకు సహాయపడుతుంది.

## కాంగ్రెస్ రాజకీయ ప్రముఖుడు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి వర్ధంతి (జూన్ 9)



పాల్వాయి గోవర్ధన్ రెడ్డి తెలంగాణా రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు.

పాల్వాయి స్వగ్రామం నల్గొండ జిల్లా, చండూరు మండలం, ఇడికుడ. ఆయన నవంబరు 20, 1936న జన్మించారు . తండ్రి రంగారెడ్డి, తల్లి అనసూయమ్మ. ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిధిలోని వివేకవర్ధిని కళాశాలలో బి. ఎ. చదివారు . జూన్ 16, 1962 ఆయనకు సృజమని తో వివాహం జరిగింది. ఈ దంపతులకు ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె ఉన్నారు. యునైటెడ్ ఆంధ్రప్రదేశ్‌లోని నల్గొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గం నుండి 1967 లో పల్వాయి మొదటిసారి శాసనసభకు ఎన్నికయ్యారు. ఈయన ఐదుసార్లు రాష్ట్ర శాసనసభకు ప్రాతినిధ్యం వహించారు. తరువాత కౌన్సిల్ సభ్యుడిగా రెండు పర్యాయాలు పనిచేశారు . ఈయన ఏప్రిల్ 2012 లో పార్లమెంటు ఎగువ సభలో సభ్యుడయ్యారు . మహబూబ్‌నగర్ జిల్లా నుండి వచ్చిన ఆయన 1980 ల ప్రారంభంలో కోట్ల విజయభాస్కరరెడ్డి మరియు భవనం వెంకట్ రామ్ క్యాబినెట్లలో మంత్రి పదవులను నిర్వహించారు. పాల్వాయి యూత్ కాంగ్రెస్ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని వీడకుండా అందులోనే ఉన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ కుటుంబాలతో ఆయనకు మంచి పరిచయం ఉంది. జూన్ 9, 2017 న ఆయన హిమాచల్ ప్రదేశ్ లోని కులు పర్యటనలో ఉండగా గుండెపోటుతో మరణించారు .

**డా జొన్నకూటి ప్రమోద్ కుమార్**
**9490833108.**

## వివేకా హత్యకేసు లో కీలక అప్ డేట్... ఏ8 గా అవినాష్!

రెండు తెలుగు రాష్ట్రాల్లో నూ కీలక అంశం గా మారి ఎన్నో సంచలనాలు సృష్టిస్తూ నిత్యం వార్తల్లో హాట్ టాపిక్ గా మారిన వైఎస్ వివేకా హత్య కేసు లో తాజాగా రెండు కీలక అప్ డేట్ లు తెర పైకి వచ్చాయి. అందు లో ఒకటి వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి ది కాగా.. మరొకటి ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్ వ్యవహారం.

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్యకే సు లో నిందితుడు భాస్కర్ రెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ పై శు క్రవారం సీబీఐ కోర్టు తీర్పు వెలువరించనుంది. భాస్కర్ రెడ్డి కి బెయిల్ ఇవ్వొద్దని ఈనెల 5న దాఖలు చేసిన కౌంటర్ లో సీబీఐ పలు కీలక విషయాలు ప్రస్తావించింది. కుట్ర సాక్ష్యాల చెరిపివేత లో అవినాష్ రెడ్డి భాస్కర్ రెడ్డిల ప్రమేయం ఉందని చెప్పినె సీబీఐ అధికారులు.. దర్యాప్తును పక్కదారి పట్టించేలా తండ్రీ కొడుకులు నిరంతరం ప్రయత్నిస్తున్నారని స్పష్టం చేశారు.

అవు ను భాస్కర్ రెడ్డి కి బెయిల్ ఇవ్వొందంటూ కూడా సీబీఐ బలమైన వాదన వినిపించే ప్రయత్నం చేసింది. ఇందు లో భాగంగా... భాస్కర్ రెడ్డి కి బెయిల్ ఇస్తే దర్యాప్తును కీలక సాక్షుల ను ప్రభావితం చేస్తారని.. కడప పులివెందుల ప్రాంతాల్లో భాస్కర్ రెడ్డి చాలా ప్రభావితం చేయగల వ్యక్తి అని సీబీఐ పేర్కొంది.

అతన్ని అరెస్టు చేసినప్పుడు కడప లో జరిగిన ధర్నాలు ప్రదర్శనలే ఆయన బలానికి నిదర్శనం అని సీబీఐ గుర్తుచేసింది! భాస్కర్ రెడ్డి కి బెయిల్ ఇచ్చేసిన తర్వాత ఎన్ని షరతులు పెట్టినా ప్రయోజనం లేదని సీబీఐ స్పష్టం చేసింది!

ఇదే క్రమంలో%ౌ% వైఎస్ అవినాష్ రెడ్డి ని ఈ కేసు లో సీబీఐ ఎనిమిదో నిందితుడు(ఏ8) గా చేర్చింది. గతం లో దాఖలు చేసిన కౌంటర్ లో అవినాష్ రెడ్డి ని సహనిందితుడి గా మాత్రమే పేర్కొన్న సీబీఐ.... ఈనెల 5న దాఖలు చేసిన కౌంటర్ లో మాత్రం ఏ8గా ప్రస్తావించింది. వివేకా హత్యకు కుట్ర సాక్ష్యాల ను చెరిపివేయడం లో వైఎస్ భాస్కర్ రెడ్డి అవినాష్ రెడ్డి ప్రమేయం ఉందని.. దీని కి సంబంధిత ఆధారాలు తమ వద్ద ఉన్నాయని సీబీఐ సంచలన విషయాలు తెలిపింది.

ఈ సందర్భంగా మరిన్ని కీలక విషయాలు వెల్లడించిన సీబీఐ అధికారులు... శివశంకర్ రెడ్డి ఫోన్ చేసిన నిమిషం లోనే అవినాష్ రెడ్డి హత్యాస్థలికి చేరుకున్నారని.. కేసు పెట్టొద్దని పోస్టుమార్టం వద్దని సీఐ శంకరయ్యకు అవినాష్ శివశంకర్ రెడ్డి చెప్పార ని.. ఈ క్రమంలో సీబీఐ కి కోర్టుకు ఏమీ చెప్పొద్దని దస్తగిరిని ప్రలోభపెట్టే ప్రయత్నం కూడా అవినాష్ రెడ్డి చేశారని సీబీఐ పేర్కొంది!

ఇదే సమయం లో వివేకా హత్య విషయం సీఎం జగన్ కు ఉదయం 6.15కి ముందే తెలుసని పునరుద్ఘాటించిన సీబీఐ... వివేకా పీఏ బయట కు చెప్పకముందే ఈ హత్య వ్యవహారం జగన్ కు తెలుసని ఆ విషయాన్ని తాము దర్యాప్తులో గుర్తించామని సీబీఐ తెలిపింది.

## విశాఖపట్నంలో హెూమి భాభా క్యాన్సర్ హాస్పిటల్ ప్రారంభం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** హెూమి భాభా క్యాన్సర్ హాస్పిటల్ విశాఖపట్నం అగానంపుడిలోని 170 బెడ్ తృతీయ రిఫెరల్ ఆంకోలాజిక్ సెంటర్ ప్రారంభం హెచ్ బి సి హెచ్ ఆర్ సి అనేది టాటా మెమోరియల్ సెంటర్ యొక్క యూనిట్ (అటామిక్ ఎనర్జీ విభాగం యొక్క స్వయంప్రతిపత్త సంస్థ, భారత ప్రభుత్వం). దీనిని 11 మే 2023 న గౌరవనీయ భారత ప్రధాన మంత్రి దేశానికి అంకితం చేశారు.

క్యాన్సర్ రోగుల సంరక్షణను పెంచ డానికి అనేక సౌకర్యాలను నియమిం చింది. ఈ సౌకర్యాలన్నీ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ మరియు కోటక్ సెక్యూరిటీస్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాల ద్వారా ప్రారంభించబడ్డాయి.

కోటక్ సెక్యూరిటీస్ నిధులు సమ కూర్చిన ఐ ఎన్ ఆర్ 80 లక్షల ఖర్చుతో కొత్త హైపర్బారిక్ ఆక్సిజన్ థెరపీ యూనిట్ ప్రారంభించబడింది. భారత దేశం యొక్క తూర్పు తీరంలో పౌర రంగంలో ఇది మొదటిది. వాస్తవానికి గ్యాస్ ఎంబాలిజం మరియు డికం ప్రెషన్ అనారోగ్యం వంటి అత్యవసర పరిస్థితులకు చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు, ఇది రేడియేషన్ ప్రేరిత సిస్టిటిస్ మరియు ప్రోక్టిటిస్, డయాబెటిక్ పాదం మరియు కణజాల ఫ్లాపుల నివృత్తి వంటి అనేక ఇతర పరిస్థితులకు చికిత్స చేయడానికి ఇప్పుడు దీనిని ఉపయోగిస్తున్నారు. క్యాన్సర్ సంరక్షణ కోసం కొత్త సూచనలను అన్వేషించడంలో మరియు క్యాన్సర్ సంరక్షణ సమస్యలను తగ్గించడంలో పరిశోధన కోసం ఈ సాధనాన్ని కూడా ఉపయోగించాలని హెచ్ బి సి హెచ్ ఆర్ సి యోచిస్తోంది.

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆపరేటింగ్ గదులు మరియు కేంద్రం యొక్క ఇంటెన్సివ్ కేర్ యూనిట్ల కోసం స్టేట్ ఆఫ్ ఆర్ట్ క్లినికల్ మానిటరింగ్ సిస్టమ్స్ నిధులు సమకూర్చడానికి ఐ ఎన్ ఆర్ 1.8 కోట్లను అందించింది. ఈ మానిటర్లు సంవత్సరానికి 2500 మందికి పైగా రోగుల రోజువారీ సంరక్షణలో ఉపయోగించబడతాయి, వీరు ఆసుపత్రి యొక్క ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో పనిచేస్తారు. వారు రాబోయే 6 నెలల్లో ఇన్స్టిట్యూట్లో శస్త్రచికిత్సలు చేసే ప్రస్తుత సామర్థ్యాన్ని రెట్టింపు చేసి, ఆంకోలాజిక్ చికిత్స కోసం వేచి ఉన్న జాబితాను తగ్గిస్తారు. ఆర్ట్ నెక్స్ట్ జనరేషన్ సీక్వెన్సింగ్ యూనిట్ (అయాన్ జీన్ స్టూడియో ఎస్ 5 టిఎమ్) యొక్క స్థితిని సేకరిం చడానికి ఐ ఓ సి ఎల్ హెచ్ బి సి హెచ్ ఆర్ సి కి ఐ ఎన్ ఆర్ 1 కోట్లను అందించింది, ఇది మానవ జన్యువు యొక్క మొత్తం లేదా భాగాల యొక్క వేగవంతమైన క్రమంలను అనుమతిస్తుంది. అనేక క్యాన్సర్లకు గుర్తించడానికి, రోగనిర్ధారణ మరియు వ్యక్తిగతీకరించిన చికిత్సను గుర్తించడానికి ఎన్‌జిఎస్ ఉపయోగపడుతుంది. రక్త క్యాన్సర్లు, ఊపిరితిత్తుల, పెద్దప్రేగు, రొమ్ము, మూత్రాశయం మరియు అనేక ఇతర క్యాన్సర్లతో సహా అనేక క్యాన్సర్లలో ఎన్ లు ఇప్పటికే ఉత్పరివర్తనలు మరియు టైలరింగ్ చికిత్సను గుర్తించడానికి ఇప్పటికే ఉపయోగించబడ్డాయి. అందువల్ల క్యాన్సర్ల కోసం అభివృద్ధి చెందుతున్న వ్యక్తిగతీకరించిన చికిత్సా పద్ధతులకు ఎన్ లు ఉపయోగపడతాయి. యాంటీబయాటిక్ వాడకంలో విస్తరించిన అనువర్తనాలతో బ్యాక్టీరియా మరియు వైరస్ల జన్యువులను క్రమం చేయడానికి కూడా ఉపయోగించవచ్చు, మానవ గట్ మైక్రోబయోమ్ మరియు మొదలైనవి అధ్యయనం చేస్తాయి.

ఈ సదుపాయాలను ఐసిఎల్ ఐఎల్ఎల్ యొక్క బి హెచ్‌బిసిహెచ్ ఆర్‌సి విశాఖపట్నం ఈ సంస్థలకు దాని సేవలను మెరుగుపరచడంలో మరియు విస్తరించడంలో సహాయపడినందుకు చాలా కృతజ్ఞతలు.


## జమ్ముకశ్మీర్ జైస్వాల్ వంతెన నిర్మాణం పూర్తయిందని వెల్లడించిన నితిన్ గడ్కరీ

**విజయవాడ, (పీఐబీ):** జమ్ముకశ్మీర్ ఎన్‌హెచ్-44పై ఉన్న ఉధంపూర్-రాంబన్ సెక్షన్‌లో చీనాబ్ నదిపై 2-వరుసల జైస్వాల్ వంతెన నిర్మాణం పూర్తయిందని కేంద్ర రోడ్డు రవాణా & జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఈ బ్యాలెన్స్‌డ్ కాంటిలివర్ బ్రిడ్జిని 118 మీటర్ల పొడవుతో 20 కోట్లతో నిర్మించామని ట్విట్టర్ ద్వారా వెల్లడించారు.

ఈ వంతెన రెండు విధాలా ప్రయోజనకారిగా ఉంటుందని గడ్కరీ అన్నారు. మొదటిది, చందర్‌కోట్ నుంచి రాంబన్ సెక్షన్ వరకు రద్దీని తగ్గిస్తుంది, వాహనాల రాకపోకలు మరింత సులభంగా మారతాయి. రెండోది, త్వరలో ప్రారంభం కానున్న జమ్ము-శ్రీనగర్ జాతీయ రహదారి 44పై, 'అమర్‌నాథ్ యాత్ర' సమయంలో వాహనాలు, యాత్రికుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేస్తుంది.

గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, జమ్ముకశ్మీర్‌లో అద్భుతమైన జాతీయ రహదారి మౌలిక సదుపాయాలు కల్పించాలన్న నిబద్ధతతో పని చేస్తున్నట్లు గడ్కరీ చెప్పారు. ఈ అభివృద్ధి ఈ ప్రాంత ఆర్థిక వృద్ధికి దోహదపడటమే కాకుండా, ప్రధాన పర్యాటక కేంద్రంగా ఆకర్షణను పెంచుతుందని అన్నారు.

## ఏపీలో 12వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం




ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జూన్ 12వ తేదీ నుండి స్కూల్స్ పునఃప్రారంభమవుతాయని విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ గురువారం వెల్లడించారు. ఈ నెల 12న పల్నాడు జిల్లా క్రోసూరులో సీఎం జగన్ ప్రభుత్వ పథకం జగనన్న విద్యా కానుక కిట్ లను విద్యార్థులకు అందిస్తారని తెలిపారు. దాదాపు రూ.2500తో జగనన్న విద్యా కానుక కిట్ లు ఇస్తున్నట్లు వెల్లడించారు. అలాగే పదో తరగతి, ఇంటర్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా సత్కారం ఉంటుందన్నారు. జగనన్న విద్యా కానుక కోసం 1100 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 28న నాలుగో విడత అమ్మఒడి నిధులను విడుదల చేయనున్నట్లు చెప్పారు. గోరుముద్ద ద్వారా పౌష్టికాహార భోజనం అందిస్తున్నామన్నారు.

## రైలింజన్‌కు మరమ్మత్తులు చేసిన ఉక్కు కార్మికులు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఉక్కు కార్మికులు అత్యంత ప్రతిభావంతులని సీజీఎం (మిల్స్, లాజిస్టిక్స్, వర్క్స్ కాంట్రాక్టు) యు.శ్రీధర్ అన్నారు. పాడైపోయిన రైలు ఇంజన్ (లోకో)ను బయటకు పంపకుండ ట్రాఫిక్ విభాగం ఉద్యోగులు ప్రతిభతో మరమ్మత్తులు నిర్వహించి తిరిగి వినియోగంలోకి తెచ్చారు. ఈ రైలు ఇంజన్ ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీజీఎం మాట్లాడుతూ పాడైపోయిందనుకున్న ఇంజన్ను తిరిగి వినియోగంలోకి తేవటం అభినందనీయమని, సంస్థకు కోట్లాది రూపాయలను ఆదా చేశారన్నారు. ఉద్యోగులు ఐక్యంగా శ్రమించి సంస్థను మరింత ప్రగతి పథంలోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి డి. విజయకుమార్, డీజీఎంలు ఎస్వీఎన్. రాజు, చక్రపాణి, అధికారులు, వివిధ కార్మిక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఐఆర్ఎఫ్ లో ఆకట్టుకునే రీతిలో 64వ ర్యాంక్‌ను సాధించిన సిమాట్స్ ఇంజనీరింగ్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** చెన్నైలోని సవీత ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ టెక్నికల్ సైన్సెస్ (సిమాట్స్) డీమ్డ్ యూనివర్శిటీలో భాగమైన సిమాట్స్ ఇంజనీరింగ్ , నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) ర్యాంకింగ్స్‌లో ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. ర్యాంకింగ్స్ లో పాల్గొన్న 8000ం సంస్థలలో సిమాట్స్ ఇంజనీరింగ్ , ఇంజనీరింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 64వ ర్యాంక్‌ను సాధించింది మరియు 2023 ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో యూనివర్శిటీ కేటగిరీలో సిమాట్స్ 13వ ర్యాంక్‌ను సాధించింది, తద్వారా ఉన్నత విద్యా రంగంలో అగ్రగామి సంస్థగా తన స్థానాన్ని పదిలపరుచుకుంది.ఈ విశేషమైన విజయంతో, సిమాట్స్ డీమ్డ్ విశ్వవిద్యాలయం సంపూర్ణ అభివృద్ధికి తన నిబద్ధతను మరియు విద్య యొక్క అన్ని అంశాలలో శ్రేష్ఠతను ప్రదర్శించింది. ప్రతిభను పెంపొందించడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం మరియు విద్యాపరమైన అంశాలను ప్రోత్సహించడం వంటి దాని ప్రధాన విలువలకుకట్టుబడివుంది . యువ మేధావుల ప్రతిభను తీర్చిదిద్దటంలో మరియు వారు ఎంచుకున్న రంగాలలో విజయం దిశగా వారిని నడిపించడంలో సిమాట్స్ లోని అధ్యాపకులు కీలక పాత్ర పోషించారు. ఎన్ఐఆర్ఎఫ్ 2023లో సిమాట్స్ డీమ్డ్ యూనివర్శిటీ 64వ ర్యాంక్ సాధించడం పట్ల సిమాట్స్ డీమ్డ్ యూనివర్శిటీ గౌరవనీయ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.ఎమ్. వీరయ్యన్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ "ఈ గుర్తింపు సిమాట్స్ ఇంజనీరింగ్ అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థుల అచంచలమైన అంకితభావానికి నిదర్శనం. ఈ గుర్తింపు సాధించటానికి అవిశ్రాంతంగా వారు కృషి చేశారు" అని అన్నారు.



